www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు: 08 వెల : రూ.5.00

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
✆ : 99484 33277 / 7288825681

published from : Karimnagar, circulated to : Hyderabad, Karim nagar, Warangal, Khammam, Nalgonda, Mahabub nagar
హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 174 | బుధవారం | 04.12.2024



## చెరువుల పరిరక్షణకు కఠిన నిర్ణయాలు తప్పవు

కొంతమంది ఇబ్బంది పడినా చర్యలు తీసుకోవాల్సిందే..

శాటిలైట్ మ్యాప్ డేటా బేస్ ద్వారా హైడ్రా చెరువులను గుర్తిస్తున్నాం

మ్యాప్ ద్వారా గుర్తించి ఆక్రమణలను తొలగిస్తున్నాం

హైడ్రా కమిషనర్ రంగనాథ్

02



## పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ ప్రారంభం

ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారికి రూ.5 లక్షలు ఇస్తాం

అర్హులైన పేదలందరికీ దశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

02

# భాగ్యనగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుతాం

### న్యూయార్క్, టోక్యో తరహాలో హైదరాబాద్ అభివృద్ధి చేస్తాం

రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెడితే అద్భుత నగరం అవుతుంది

ఎస్‌టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి చర్యలు

తెలంగాణ, హైదరాబాద్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఏం తెచ్చారు?

గత సీఎం కేసీఆర్ అబద్ధాలతో గడిపేశారు

పాతబస్తీని ఇస్తాంబుల్ చేశామన్నారు

హైదరాబాద్ అభివృద్ధికి కేసీఆర్ చేసిందేమీ లేదు

రైజింగ్ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో**

హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. న్యూయార్క్, టోక్యో తరహాలో ప్రపంచంతో పోటీ పడేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నామన్నారు. నగరంలో మౌలిక వసతుల కల్పనకు రూ.7వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. ఎస్‌టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో

మిగతా 2లో..



# లక్ష కేసులు పెట్టినా.. ప్రజల పక్షాన ప్రశ్నిస్తా

అన్యాయాలను నిలదీస్తే నాపై అక్రమ కేసులు పెడుతున్నారు

రేవంత్‌కు తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు పెట్టించడం అలవాటైంది


రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేశారు

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :**

అడుగడుగునా అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నిజస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు తనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసుపై 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు. సీఎం రేవంత్‌రెడ్డి తనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. సీఎంకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు పెట్టించడం అని ఆక్షేపించారు. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేశారని అన్నందుకు యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించారని, ఇచ్చిన హామీలను ఎగవేస్తున్నారని అన్నందుకు బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించారని హరీశ్‌రావు తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైమ్ పీఎస్‌లో తనపై కేసు

మిగతా 2లో..




## హైడ్రాకు భారీగా నిధులు మంజూరు

కార్యాలయ నిర్వహణ, వాహనాల కొనుగోలుకు రూ.50 కోట్లు కేటాయింపు

ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ

ఈ నిధులు హైడ్రా పనితీరుకు మరింత బలం


## శ్రీకాంతాచారి అమరత్వం గొప్పది

ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఎన్నటికీ మరువదు

చారి మరణం ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా ఎక్స్ వేదికగా నివాళి



02

## ఆ నీటిలో మాకు వాటా ఇవ్వాలి

గోదావరి-కావేరీ అనుసంధానంతో తరలించే 148 టీఎంసీల్లో సగం కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారుల విజ్ఞప్తి

42 టీఎంసీలకు మించి ఇవ్వలేమన్న కేంద్ర జలశక్తి శాఖ

నీటి పంపిణీకి సంబంధించి కుదరని ఏకాభిప్రాయం

02

## తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక అడుగు

5 నిమిషాల్లో డ్రాయింగ్ ప్రాక్టీస్

సెక్రటేరియట్‌లో బిల్డ్ నౌ అనే యాప్ అందుబాటులోకి..

గృహ సముదాయాల అమ్మకాల్లో కూడా హైదరాబాద్ ముందంజ

వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

02






02

## సీఎం రేవంత్‌ను కలిసిన తలసాని..

ఓ వైపు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న బీఆర్ఎస్

ముఖ్యమంత్రితో భేటీ అయిన బీఆర్ఎస్ నేత శ్రీనివాస్‌యాదవ్

సోషల్ మీడియాలో ఫొటో వైరల్



అత్యవసరమైతే నా నెంబర్‌కు

## ఫోన్ చేయండి

విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవద్దని విజ్ఞప్తి

ర్యాంకుల పేరిట కాలేజీలు ఒత్తిడికి గురి చేయొద్దు

విద్యార్థుల కోసం ఫోన్ నెంబర్ ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి

02



## లక్ష కేసులు పెట్టినా.. ప్రజల పక్షాన ప్రశ్నిస్తా

(మొదటిపేజీ తరువాయి)

పెట్టించారన్నారు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డు మీద ఈకలు పీకి.. మానకొండూరులో అక్రమ కేసు పెట్టించారని పేర్కొన్నారు. సీఎం రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారన్నారు. లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, ప్రజల పక్షాన ప్రశ్నించడాన్ని ఆపబోనని హరీశ్‌రావు తేల్చి చెప్పారు.



## చెరువుల పరిరక్షణకు కఠిన నిర్ణయాలు తప్పవు

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :**

కొంతమంది ఇబ్బందిపడినప్పటికీ చెరువులు, నాలాల రక్షణలో కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన జియో స్మార్ట్ ఇండియా రెండో సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జియో సైన్స్ ఇప్పుడు ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైందన్నారు. పారిశ్రామిక రంగాలతో పాటు ప్రభుత్వాలకు ఈ జియో స్పేషియల్ టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతోందన్నారు. జియో స్పేషియల్ టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ప్రధానమైనదన్నారు. శాటిలైట్ మ్యాప్ డేటా బేస్ ద్వారా హైడ్రా ఆయా ప్రాంతాల్లోని చెరువులను గుర్తిస్తోందన్నారు. ఇది చెరువుల సంరక్షణ కోసం ఎంతో ఉపయోగపడుతోందన్నారు. మ్యాప్ ద్వారా ఆక్రమణలను గుర్తించి తొలగిస్తున్నట్లు చెప్పారు. నాలాలు ఆక్రమణకు గురై వాటి మధ్య ఇంటర్ కనెక్టివిటీ పోయి వ్యర్థ జలాలు చెరువుల్లో కలుస్తున్నాయన్నారు.

## అత్యవసరమైతే నా నెంబర్‌కు ఫోన్ చేయండి

**ప్రజానావ, హైదరాబాద్ :**

అత్యవసరమైతే విద్యార్థులు తనను సంప్రదించవచ్చని, ఆత్మహత్య చేసుకోవద్దని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇంటర్ కాలేజీల్లో విద్యార్థుల మరణాలపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పది రోజుల్లో ముగ్గురు విద్యార్థుల ఆత్మహత్య బాధాకరమన్నారు. కాలేజీ యాజమాన్యం ర్యాంకుల పేరిట ఒత్తిడికి గురి చేసే విధానాలు విడనాడాలని సూచించారు. విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అత్యవసరమైతే తన ఆఫీసు ఫోన్ నెంబర్ 8688007954కు ఫోన్ చేయాలని విద్యార్థులకు సూచించారు. అంతేకాదు, minister.randbc@gmail.com ఈమెయిల్ ఐడీ ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపారు.



# భాగ్యనగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుతాం

(మొదటిపేజీ తరువాయి)



భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రైజింగ్ వేడుకల్లో సీఎం రేవంత్ మాట్లాడారు. 'ప్రజా పాలన కోసం ఏడాది క్రితం ప్రజలు తీర్పు ఇచ్చారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని పెంచాం. మెట్రోను హైదరాబాద్‌కు తీసుకొచ్చింది కాంగ్రెస్సే. రాష్ట్ర ఆదాయంలో 60 శాతం హైదరాబాద్, రంగారెడ్డి నుంచే వస్తుంది. రీజినల్ రింగ్ రోడ్డు తెలంగాణకే మణిహారం. రూ.35 వేల కోట్లతో 360 కి.మీ రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రయత్నిస్తున్నాం. ఇబ్రహీంపట్నంలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్‌ను నిర్మించబోతున్నాం. ఓఆర్ఆర్‌కు అనుబంధంగా ముచ్చర్ల ప్రాంతంలో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తాం. 40 నుంచి 50 వేల ఎకరాల్లో అద్భుతంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. టోక్యో, న్యూయార్క్‌తో పోటీ పడేలా నిర్మిస్తాం. రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెడితే హైదరాబాద్ అద్భుత నగరం అవుతుంది. గత సీఎం అబద్ధాలతో గడిపేశారు. పాతబస్తీని ఇస్తాంబుల్ చేశామన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి గత ప్రభుత్వం చేసిందేమీ లేదు. కాలుష్యం పెరిగి.. ఢిల్లీ, బెంగళూరు, ముంబయి, చెన్నై, కోల్‌కతా నగరాలు నివసించేందుకు వీలు లేకుండా మారాయి. 10 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేసేలా వాటర్ హార్వెస్టింగ్ బావులను నిర్మిస్తున్నాం. మా ప్రభుత్వ హయాంలో స్థిరాస్తి వ్యాపారం 29 శాతం పెరిగింది. అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చుతోంది. మూసీ పునరుజ్జీవనం చేయకుండా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు. చిత్తశుద్ధి ఉంటే మూసీ అభివృద్ధి పనులకు కిషన్‌రెడ్డి.. కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలి. తెలంగాణ, హైదరాబాద్‌కు కిషన్ రెడ్డి ఏం తెచ్చారు? మెట్రోకు రూ.35 వేల కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు అవసరం అవుతాయి. ఈ రెండు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెస్తారో కిషన్ రెడ్డి చెప్పాలి. గుజరాత్‌కు మోదీ నిధులు తీసుకెళ్తుంటే.. కిషన్ రెడ్డి చూస్తున్నారే తప్ప ఏం చేయడం లేదు. నిధులు తెస్తారో... గుజరాత్‌కు వలస వెళ్తారో కిషన్‌రెడ్డి చెప్పాలి. మూసీ పునరుజ్జీవానికి బీఆర్ఎస్, బీజేపీ ఎందుకు అడ్డువస్తున్నాయో చెప్పాలి. అభివృద్ధి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందని భారాస ఏడుస్తోంది. హైదరాబాద్ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నాం. మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఈ సబ్‌కమిటీలో సభ్యులుగా ఉంటారు. మాది ప్రజా ప్రభుత్వం.. ప్రతిపక్షాల సలహాలు స్వీకరిస్తాం. రాష్ట్రాభివృద్ధికి భారాస, భాజపా ఉపసంఘానికి ప్రతిపాదనలు, సూచనలు ఇవ్వాలి. మేధావులు కూడా రాష్ట్ర అభివృద్ధికి ప్రతిపాదనలు చేయాలి. సహేతుకంగా ఉంటే అమలు చేస్తాం. అంతేకానీ, ప్రభుత్వం ఏం చేసినా అడ్డుకుంటామంటే అంగీకరించం. తాత పేరో.. నాన్న పేరో చెప్పి ఈ కుర్చీలో కూర్చోలేదు. అభివృద్ధిని అడ్డుకునేవాళ్లను ఎలా ఆపాలో మాకు తెలుసు' అని సీఎం అన్నారు.

**మూసీ ప్రాజెక్టు కోసం ఎంత ఖర్చుకైనా వెనకాడం : భట్టి విక్రమార్క**

తెలంగాణకు హైదరాబాద్ తలమానికం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నగరంలో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 'హైదరాబాద్ అభివృద్ధికి గత ప్రభుత్వం చేసిందేమీ లేదు. గతంలో కాంగ్రెస్ చేసిన ప్రగతిని.. బీఆర్ఎస్ చేసినట్లు చూపించింది. ప్రజల జీవనానికి అనుగుణంగా గతంలో కాంగ్రెస్ అనేక సౌకర్యాలు కల్పించింది. అభివృద్ధి చెందిన దేశాలు నదులను పరిశుభ్రంగా ఉంచుతున్నాయి. నదుల చుట్టూ పర్యాటకం అభివృద్ధి చేసి ఆర్థికంగా పురోగతి సాధిస్తున్నాయి. హైదరాబాద్ అభివృద్ధి కోసం మూసీ పునరుజ్జీవనం చేయాలనుకున్నాం. మూసీ పునరుజ్జీవనం చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని సోషల్ మీడియా ద్వారా కుట్రలు చేస్తున్నారు. మూసీ పరివాహక ప్రజలు అభివృద్ధి చెందకూడదని బీఆర్ఎస్, బీజేపీ కుట్ర చేస్తున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం ఎంత ఖర్చుకైనా వెనకాడం. హైదరాబాద్‌లో 400 మురికి వాడలున్నాయి' అని భట్టి విక్రమార్క తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక అడుగు

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :**




సెక్రటేరియట్‌లో బిల్డ్ నౌ అనే యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు మంత్రి శ్రీధర్ బాబు. తెలంగాణ ప్రభుత్వం యొక్క నూతన సమగ్ర భవనాలు , లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూటినీ వ్యవస్థ ఇది. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూటినీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుంది. ఈ అత్యాధునిక వ్యవస్థ భవన నిబంధనలు , అనుమతులకు సంబంధించి ప్రజల అవసరాలను వేగంగా తీర్చడంతో పాటు విశ్వసనీయంగా , స్నేహపూర్వకంగా ఉంటుంది. ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, అధునాతన వ్యవస్థ. ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, ఆధునాతన వ్యవస్థ భారత దేశంలోనే అత్యంత వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూటినీ వ్యవస్థగా బిల్డ్ నౌ నిలుస్తుంది. అత్యాధునిక టెక్నాలజీతో ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. ఈ కొత్త వ్యవస్థ అనేక విప్లవాత్మక లక్షణాలను కలిగిఉంది: బహుళ అంతస్తుల భవనాలను కూడా 5 నిమిషాల్లో ప్రాసెస్ చేయగల వేగంతమైన స్క్రూటినీ ఇంటిన్ ఇది. ప్రజలు పలు విభాగాలకు వెళ్లడం , వివిధ పోర్టల్స్ మారే అవసరం లేకుండా అనుమతి ప్రక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ పేస్ ఇది. ప్రజలు తమ భవనాలను నిర్మాణానికి ముంది వాస్తవికంగా అగ్మెంటెడ్ రియాలిటీ 3డీ విజువలైజేషన్ ద్వారా చూడొచ్చు. భవన నిబంధనలపై తక్షణం, కచ్చితమైన మార్గదర్శకాలను ఈ ఏఐ ఆధారిత పవర్డ్ అసిస్టెంట్ అందిస్తుంది. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందుకు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవాకశం కల్పిస్తుంది. డేటా ఆధారిత పాలనను చిత్తశుద్ధితో అమలు చేస్తుంది. అయితే ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నివేదికను ప్రజల ముందు పెడుతున్నామన్నారు. రికార్డు స్థాయిలో పట్టణాభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పర్ క్యాపిటల ఇంకమ్ 19.3 సీఏజీఆర్ చొప్పున పెరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికి మొదటి స్థానంలో ఉందని, జీఎస్‌డీపీ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ అనివాల్ గ్రోత్ రేట్ పెరిగిందన్నారు. చాలా మంది కి ఉపాధి కల్పన.. ప్రతీ ఇంట్లో ఆదాయం పెరిగిందని, తమ మధ్య సిద్ధాంత పరంగా రాజకీయ విధానాలు వేరుగా ఉన్న.. ప్రగతిశీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు శ్రీధర్‌బాబు. గృహ సముదాయాల అమ్మకాల్లో కూడా హైదరాబాద్ ముందంజలో ఉందని, హోమ్ లోన్స్ అంశంలో కూడా హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, 45 వేల ఉద్యోగాలు ఐటీలో ఇచ్చాము. ప్రస్తుతం 9.7 లక్షల మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్ లో పని చేస్తున్నారన్నారు. అంతేకాకుండా..'అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐటి సెంటర్లు హైదరాబాద్ లో ఉన్నాయి. రాబోయే మూడేళ్ళ లో 34 మిలియన్ స్క్వార్ ఫీట్ నుంచి 37 మిలియన్ల స్కైర్ ఫీట్ ఆఫీస్ స్పెస్ కావాలని అడుగుతున్నారు. 1.37 వేల రెసిడెన్షియల్ యూనిట్లు కావాలని కోరుతున్నారు. 23 శాతం బిల్డింగ్ పర్మిషన్స్ అధికంగా ఇచ్చాము. హైదరాబాద్ నగరం ప్రపంచంలోని ఐదు నగరాల్లో ఒకటిగా నిలిచింది. హైదరాబాద్ మహా నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. సరళికృత అడ్మిస్ట్రేషన్ రిఫామ్స్ తేవాలని భావిస్తున్నాము. పౌర సేవలను సరళీకృతం చేస్తాము.' అని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

# పది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ ప్రారంభం


**ప్రజానావ, ఖమ్మం బ్యూరో :**

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ పదిరోజుల్లో ప్రారంభం అవుతోందని గృహనిర్మాణ, ఐఅండ్ పీఆర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. టేకులపల్లి మండలంలో మంత్రి సోమవారం పర్యటించారు. మండలంలో రూ. 17.38కోట్లతో చేపడ్తున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఇండ్ల స్థలం ఉండి ఇల్లు లేని అర్హులైన వారికి వారికి ఇల్లు కట్టుకునేందుకు రూ. 5లక్షలు ఇవ్వనున్నట్టు తెలిపారు. అర్హులైన పేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ చేయనున్నట్టు పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. ప్రజల వద్ద నుంచి వినతిపత్రాలు తీసుకున్నారు. ఈ ప్రోగ్రాంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీఓ రాహూల్, ఈఈలు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, చారి, తిరుమలేష్, ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నేతలు భూక్యా దళ్ సింగ్, ఏలూరి కోటేశ్వరరావు, దేవా నాయక్, రెడ్యా నాయక్ పాల్గొన్నారు. మంత్రి పర్యటన సందర్భంగా పోలీస్‌లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



**5న ఇందిరమ్మ యాప్ ప్రారంభం...**

సంక్రాంతి పండుగ తర్వాత రైతులకు రైతు భరోసా ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గువ్వలగూడెం, కొత్తూరు, బైరవునిపల్లి, మంగాపురం తండ, రాయిగూడెం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబరు మూడున ఎన్నికల ఫలితాలు వచ్చాయని అందరి దీవెనలతో ఎమ్మెల్యే గా గెలవడంతో పాటు మంత్రి అయ్యాయని అన్నారు. ప్రభుత్వం రైతును రాజును చేయాలని అనేక కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టారని దానిలో భాగంగానే రూ. 2800 కోట్ల రెండు లక్షల రైతులకు రుణమాఫీ చేశామన్నారు. ఈ సంవత్సరం 3500 ఇళ్లు మంజూరు చేస్తామని , రానున్న నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మంత్రి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ ఖాజామియా పాల్గొన్నారు.




## హైడ్రాకు భారీగా నిధులు మంజూరు..

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :**

హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు, పార్కుల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు తెలంగాణ ప్రభుత్వం భారీ నిధులు కేటాయించింది. మంగళవారం, హైడ్రా కార్యాలయ నిర్వహణకు, వాహనాల కొనుగోలుకు రూ.50 కోట్ల నిధులు విడుదల చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హైడ్రా ఆవిర్భావం తరువాత జీహెచ్ఎంసీ పరిధిలోని పలు చెరువులు, కుంటలు ఆక్రమణల నుండి విముక్తి పొందాయి. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నగరంలోని పర్యావరణాన్ని కాపాడేందుకు ఈ సంస్థ నిరంతర శ్రమ చేస్తోంది.

**ప్రత్యేక బిల్లు, విస్తృత అధికారాలు...**

హైడ్రాకు మరింత శక్తివంతమైన అధికారాలు ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఈ బిల్లు ద్వారా హైడ్రా అనేక విస్తృత అధికారాలను పొందుతూ, చెరువుల రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను అధునాతన సాంకేతిక పద్ధతులు, వాహనాల కొనుగోలు, కార్యాలయ నిర్వహణకు ఉపయోగించనున్నారు. ఈ నిధులు హైడ్రా పనితీరుకు మరింత బలం చేకూరుస్తాయి. ఈ చొరవతో చెరువుల సంరక్షణ, పర్యావరణ రక్షణలో హైదరాబాద్ నగరం దేశానికే ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## శ్రీకాంతాచారి అమరత్వం గొప్పది



**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండను, కేసీఆర్ అరెస్ట్‌ను చూసి తట్టుకోలేక శ్రీకాంతచారి ఆత్మహత్య చేసుకున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శ్రీకాంతచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందని గుర్తు చేసుకున్నారు. ఆయన అమరత్వం గొప్పదని, ఆయన ప్రాణత్యాగాన్ని తెలంగాణ ప్రజానీకం ఎన్నటికీ మరువదన్నారు. శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా ఎక్స్ వేదికగా నివాళులర్పించారు. 'శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా ఆయనకు జోహార్లు అర్పిస్తున్నాను. జోహార్ శ్రీకాంతచారి! జై తెలంగాణ' అని రాసుకొచ్చారు.

**హరీశ్‌రావు నివాళి...**

మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతచారి 15వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు నివాళులర్పించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అగ్నికి ఆహుతి అవుతూ కూడా 'జై తెలంగాణ' అని నినదించిన పోరాటయోధుడు శ్రీకాంతచారి అని పేర్కొన్నారు. కేసీఆర్ అరెస్టును, ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్నాడన్నారు. జోహార్ శ్రీకాంతచారి అని ట్వీట్ చేశారు.

## ఆ నీటిలో మాకు వాటా ఇవ్వాలి

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :**

గోదావరికావేరీ నదుల అనుసంధానంతో తెలంగాణ అధిక భూభాగాన్ని కోల్పోతోందని, కాబట్టి తమకు నీటి వాటాలో ఎక్కువ ఇవ్వాలని తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. జాతీయ జల అభివృద్ధి సంస్థ 74వ పాలకమండలి సమావేశం కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ అధ్యక్షతన ఈరోజు జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ నుంచి నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్, ఇంజినీర్లు వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ నుంచి చేపడుతున్నందున అధిక వాటా ఇవ్వాలన్నారు. గోదావరికావేరీ అనుసంధానంతో తరలించే 148 టీఎంసీల్లో సగం వాటా ఇవ్వాలన్నారు. అయితే ఇలా మళ్లించే నీటిలో 42 టీఎంసీలకు మించి నీటిని తెలంగాణకు ఇవ్వలేమని కేంద్ర జలశక్తి శాఖ స్పష్టం చేసింది. నీటి వాటా పంపిణీకి సంబంధించి రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ నెలాఖరున మరోసారి సమావేశం నిర్వహించాలని కేంద్ర జలవరుల శాఖ భావిస్తోంది.

## సీఎం రేవంత్‌ను కలిసిన తలసాని..

**ప్రజానావ, హైదరాబాద్:**

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నిత్యం విమర్శలు గుప్పిస్తోంది.. బీఆర్ఎస్ నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర పదజాలంతో విరుచుకుపడుతున్నారు. ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా జనాలతో కలిసి ఆ పార్టీ నేతలు ఆందోళనలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. బంజారాహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి తలసాని భేటీ అయ్యారు. తన సోదరుడి కుమార్తె వివాహానికి రావాలంటూ రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. పెళ్లి పత్రిక అందించి, చిరునవ్వులతో చేతులు కలిపారు. దీనికి సంబంధించిన ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.





## సీసీ కెమెరాల సాయంతో నిందితుడి పట్టివేత

**ప్రజానావ, సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రంలో వాహనాలను తగులబెట్టిన గుర్తుతెలియని నిందితుడిని కేవలం రెండు గంటల్లోనే సీసీ కెమెరాల సాయంతో పట్టుకున్నట్లు పోలీసులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారి వివరాల ప్రకారం.. పట్టణంలోని పెద్దూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద బ్లాక్ నెంబర్ 33 ముందు పార్క్ చేసిన నాలుగు మోటార్ సైకిళ్లను ఈ నెల 2న గుర్తుతెలియని వ్యక్తి పెట్రోల్ పోసి తగులబెట్టారు. అంకం సందీప్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు కేవలం రెండు గంటల వ్యవధిలోనే సీసీ కెమెరాలు, హ్యూమన్ ఇంటలిజెన్స్ సాయంతో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. అయితే నిందితుడు ఆకారం బాలయ్య పెద్దూర్‌లోని అదే డబుల్ బెడ్ రూమ్ నివాసిగా గుర్తించినట్లు పోలీసులు పేర్కొన్నారు.



## ఖైరతాబాద్‌లో బీజేపీ బైక్ ర్యాలీ

**ప్రజానావ, ఖైరతాబాద్ :**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలు ప్రజలకు చేరవేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బీజేపీ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో జూబ్లీహిల్స్, వెంకటేశ్వర కాలనీ, బంజారా హిల్స్ డివిజన్లలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు డా. గౌతమ్ రావు, బైక్ ర్యాలీ యాత్ర ఇన్‌చార్జి శ్రవణ్ యాదవ్, నేతలు గడ్డం వెంకటస్వామి, మెచినేని శ్రీనివాస్ రావు, బద్దం మహిపాల్ రెడ్డి, బంగారం చంద్రశేఖర్, రాఘవ రెడ్డి, ముద్దంగుల శ్రీనివాస్, వినయ్ ముదిరాజ్‌తో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ పాలకవర్గానికి సన్మానం

**ప్రజానావ, వేములవాడ :**

వేములవాడ రూరల్ మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని ఎన్యుజెఐటీఎస్ జెయూ ప్రెస్ క్లబ్ బాధ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ లతో పాటు డైరెక్టర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ యు జెఐ టిఎస్ జెయు ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కొల్లూరు శ్రీనివాస్ మండల అధ్యక్షులు కోడం కనకయ్య ఉపాధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దూస రాజేందర్, గున్నాల నరేష్. కోశాధికారి జక్కుల మహేష్. జుట్టు మల్లేశం, నర్సింగోజు రామ్ కిషన్ నూక సంతోష్, చిలుక బాబు, తాటికొండ నరసింహస్వామి, చిలుక దాసు రమాకాంత్ గణేష్. చందు, గుడిసె హరీష్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో 9800 మంది దివ్యాంగులకు పెన్షన్

- అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**ప్రజానావ, సిరిసిల్ల బ్యూరో :**




రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 9800 మంది దివ్యాంగులకు పెన్షన్ అందిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవల్లో భాగంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పౌర సంక్షేమ సమితి వారి ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని శ్రీ సత్య సాయి సేవ మందిరంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఇందిరా మహిళ శక్తి పథకంలో భాగంగా సాధన సమైక్య, సాయి బాబా స్లమ్ సమైక్య ఆధ్వర్యంలో నెలకొల్పిన రెండు యూనిట్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు గతంలో క్యాంపులు నిర్వహించి వీల్‌చైర్లు, ఇతర ఉపకరణాలను అందించామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో దివ్యాంగులకు, ట్రాన్స్ జెండర్లకు ఉపాధి నిమిత్తం పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే దీనిని ప్రారంభిస్తామని చెప్పారు. భవిష్యత్తులో దివ్యాంగులకు 3శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషిచేస్తానని చెప్పారు. సరిగ్గా ఏడాది క్రితం ఇదేరోజు రాష్ట్రంలో ప్రజా పాలనకు నాంది పలికిందని, ప్రజా ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా పాలన నేటికి ఏడాది పూర్తి చేసుకుందన్నారు. ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే వరంగల్, మహబూబ్‌నగర్‌లో మహిళలు, రైతుల కోసం బహిరంగ సభను నిర్వహించామని గుర్తుచేశారు. పెద్దపల్లిలో యువత కోసం బహిరంగ సభ నిర్వహించబోతున్నామన్నారు. గత నెల 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పట్టణంలో రూ.1000 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లల ముందుకు తీసుకెళ్తామన్నారు. రాష్ట్రం అప్పుల కుప్ప అయినా సంక్షేమం,అభివృద్ధిని ఎక్కడా ఆపడం లేదన్నారు. రాబోయే రోజుల్లో మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని చెప్పారు. తమ ప్రభుత్వం ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం లేదని స్పష్టం చేశారు. నాడు మహిళలను లక్షాధికారులను చేసేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి పావలా వడ్డీ రుణాలందిస్తే.. నేడు రేవంత్ రెడ్డి ఇందిరా శక్తి పథకాన్ని ప్రారంభించారన్నారు. ఇందులో భాగంగానే ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరా శక్తి క్యాంటీన్ ప్రారంభించుకున్నట్లు గుర్తుచేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి తనవంతు కృషి చేస్తానని ఆది శ్రీనివాస్ చెప్పారు.

# ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు ధ్వంసం





**ప్రజానావ, సిరిసిల్ల:**

అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను అమర్చితే ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అధిక శబ్దంతో వెళ్తున్న 72 ద్విచక్ర వాహనాలు, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన మూడు పోలీస్ సైరన్లను ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం వాటిని సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డు రోలర్‌తో ధ్వంసం చేశారు. శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, విస్తృత తనిఖీలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇప్పటికే 10 మందిపై కేసులు నమోదు చేసి, వారి వాహనాలను సీజ్ చేశామని పేర్కొన్నారు. అధిక శబ్దం ఇచ్చే సైలెన్సర్ ఉన్న వాహనాలను గుర్తిస్తే సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్సై 87126 56441, వేములవాడ ట్రాఫిక్ ఎస్సై 87126 56440 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ కృష్ణ, ట్రాఫిక్ ఎస్సై రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన ఇద్దరికి రిమాండ్



**ప్రజానావ, వేములవాడ :**

ఉద్యోగాలు ఇప్పిస్తానని లక్షల్లో డబ్బు తీసుకొని మోసం చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతీ తెలిపారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి మంగళవారం విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఇంకెవరైనా వీరి బాధితులు ఉంటే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఉప్పర మల్యాలకు చెందిన బందరకంటి తిరుపతి (45), మంచిర్యాల జిల్లా వికాస్‌నగర్‌కు చెందిన గుమ్మా జగన్నాథరావు (56) లు వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన ఎడపల్లి స్వామి ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్నాడని తెలుసుకున్నారు. గంగాధర మండలం ఉప్పర మల్యాల కి చెందిన బందరకంటి తిరుపతి అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.2.60లక్షలు తీసుకున్నాడు. అలాగే మంచిర్యాలకు చెందిన గుమ్మా జగన్నాథ రావు అనే వ్యక్తి మున్సిపల్‌లో డేటా ఎంట్రీ జాబ్ ఇప్పిస్తా అని చెప్పి రూ.2.40లక్షలు తీసుకున్నాడు. ఆ తర్వాత బాధితుడు జగన్నాథంని ఉద్యోగం గురించి అడగ్గా, హైదరాబాద్ లో సర్వే జాబ్ ఉంది అని పవన్ రాజ్ అనే వ్యక్తి ని పరిచయం చేశాడు. ఈ క్రమంలో పవన్ రాజ్ ఇంటర్వ్యూ నిర్వహించి, రూ.2.80లక్షలు తీసుకున్నాడు. ముగ్గురు కలిసి మొత్తం రూ.7.80 లక్షలు తీసుకొని ఎలాంటి ఉద్యోగం ఇప్పించకపోవడమే కాకుండా డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురు నిందితుల్లో ఇద్దరిని అరెస్టు చేశారు. ఇంకా వీరి బాధితులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఆన్లైన్‌లోనూ ఉద్యోగాలు ఇప్పిస్తాం అనే వెబ్‌సైట్లపై నిరుద్యోగులు జాగ్రత్త వహించాలని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సూచించారు.


# మహిళా సంఘాలకు చెక్కుల అందజేత

**ప్రజానావ, సిరిసిల్ల:**


ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని బతుకమ్మ ఘాటు వద్ద మంగళవారం నిర్వహించిన అర్బన్ డే వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరా మహిల శక్తి కింద 57 సంఘాలకు రూ.6 కోట్ల 84 లక్షల చెక్కును, సిరిసిల్ల పట్టణ సమైక్య సంఘానికి పీఎం సవానిధి కింద 100 మంది వీధి విక్రయదారులకు రూ.50 లక్షల చెక్కును అందజేశారు. అనంతరం మున్సిపల్ ఆఫీసులో సేవలందిస్తున్న సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికి ఏడాది పూర్తయిన నేపథ్యంలో వేడుకలను పండగల నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రుల సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానన్నారు.

**ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను 90శాతం అమలు చేశాం**

ఇప్పటికే ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేశామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ద్వారా జీరో టికెట్లపై రూ.3740 కోట్లు అందించడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.800 కోట్లకు పైగా అందించామన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, పెద్దపల్లిలో మరో 9వేల ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు.







ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు -2024 సందర్భంగా సమీకృత రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యాలయ భవనంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలను మంగళవారం సాయంత్రం విద్యుత్ దీపాలతో అలంకరించారు.

- ప్రజానావ, సిరిసిల్ల



నూతనంగా ఎన్నికైన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాజన్న సిరిసిల్ల యూనిట్ సభ్యులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సమరసేన, సెక్రెటరీ, కోశాధికారి, సభ్యులున్నారు.

– ప్రజానావ, వేములవాడ

# దివ్యాంగులకు వీల్‌చైర్స్, ట్రై సైకిళ్ల పంపిణీ



**ప్రజానావ, అంబర్‌పేట:**

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా అంబర్‌పేట డివిజన్‌లోని మున్సిపల్ గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన దివ్యాంగుల సాధికారిక కార్యక్రమనికి అంబర్ పెట్ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు ఈ.విజయ్ కుమార్ గౌడ్, అమృత, కన్నె ఉమ రమేశ్ యాదవ్, మహాలక్ష్మితో పాటు అధికారులతో కలిసి ఎమ్మెల్యే దివ్యాంగులకు 15 వీల్ చైర్స్, 30 ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ దివాకర్, అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రజిత, జీహెచ్ఎంసీ ఎస్ఎఫ్ఏ సిబ్బంది, ఆర్పీలు, బీఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, ఆమనూరి సతీష్, అధికార ప్రతినిధి మహేశ్ ముదిరాజ్, ఆకుల మల్లేశ్, వీరేశం రాగుల, మహేశ్ గౌడ్, రమేశ్, రాజు, సంతోష్ చారి తదితరులు




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఈ నెల 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ పీ.విజయారెడ్డి కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని డివిజన్ల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

– ప్రజానావ, ఖైరతాబాద్

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్
- ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు





**ప్రజానావ, మెదక్ బ్యూరో:**

మెదక్ జిల్లా కేంద్రం మెదక్ స్టేడియంలో మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ మహేందర్, జిల్లా సివిల్ కోర్టు జడ్జి జితేందర్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ ముఖ్యతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అందరూ కలిసి మెలిసి ఉంటూ వైకల్యాన్ని పారద్రోలాలి అనే థీమ్‌తో ఈ 2024 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగులుగా పుట్టడం లోపం కాదు అదృష్టం అని అన్నారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం వైకల్య లక్షణాలు 5 నుంచి 21కి పెంచినట్లు పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ప్రత్యేక సీట్ సౌకర్యం కల్పించడంతో పాటు, మెదక్, నర్సాపూర్ బస్టాండ్లలో వారికి ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేసేందుకు దివ్యాంగులందరికీ అందరికీ తెలిసేలా నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేసేలా సంబంధిత ఆర్టీసీ డీఎంతో సంప్రదించి చర్యలు చేపడతామన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దివ్యాంగులకు వయోవృద్ధులకు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులు ఎవరూ ఇబ్బంది పడకుండా వీరికి ప్రత్యేక వీల్ చైర్‌తోపాటు ప్రత్యేక రాంపులు ఏర్పాటు చేసి వారు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సర్వే జిల్లాలో కొనసాగుతుందని రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో వారికున్న రిజర్వేషన్ ప్రకారం ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. అలాగే జిల్లాలో అన్ని మండలాల్లో ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయాల్లో వికలాంగుల సౌకర్యాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి స్వరూపను ఆదేశించారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం 5 వైకల్యాల నుంచి 21 వైకల్య లక్షణాలకు పెరిగాయన్నారు. దీంతో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చెప్పేదే చేయాలి చేసేదే ఆచరించాలనే నినాదంతో మనం చనిపోయిన కూడా మన అవయవాలు దానం చేయడం వల్ల వేరొకరికి ప్రాణం నిలబడుతుందంటే అవయవ దానంపై ముందుండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవా సహకార సంస్థ దివ్యాంగులకు సమాన న్యాయం సమాన అవకాశాలు కల్పించేలా వారికున్న చట్టాలకతీతంగా దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం వైకల్యం అనే పదాన్ని దివ్యాంగులుగా మార్చిందని, దివ్యాంగులందరూ అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలన్నారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం కింద ఎక్కువ పని దినాల్లో పనిచేసిన దివ్యాంగులైన కూలీలకు ప్రశంసా పత్రాలతో కండువాతో సత్కరించారు. అలాగే రాష్ట్ర, జిల్లాస్థాయిలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా, ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. దివ్యాంగులను శాలువాలతో సత్కరించడం జరిగింది. మెదక్ మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులు ముఖ్య అతిథులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, డీఆర్డీవో పీడీ శ్రీనివాసరావు, డీడబ్ల్యూ స్వరూప, మెదక్ జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి దేవయ్య, ఉపాధ్యక్షులు నజీర్ హుస్సేన్, నర్సాపూర్ దివ్యాంగుల యూనియన్ ఇన్‌చార్జి శ్రీకాంత్ సంబంధిత దివ్యాంగుల సంక్షేమ శాఖ ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్స్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.





## గంజాయి విక్రేతకు రిమాండ్

**ప్రజానావ, చిన్నశంకరంపేట:**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన సూరజ్ కుమార్ ఓ ఐరన్ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గంజాయి విక్రయిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం రావడంతో అనంత పద్మనాభ స్వామి గుట్ట మిర్జాపల్లి ఎక్స్ రోడ్డు సమీపంలో సోమవారం రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద 500 గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. సూరజ్ కుమార్‌ను రామయంపేట సిఐ వెంకటరాజా గౌడ్, ఎస్సై నారాయణ గౌడ్, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి రిమాండ్ కి తరలించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరాజా గౌడ్ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం కార్మికులు పరిశ్రమల్లో పనిచేయడానికి వస్తారని, కొంతమంది కార్మికులు గుట్కా, సిగరెట్, మద్యపానం, గంజాయి కి బానిసలు అవడంతో వారిని అనువుగా చేసుకొని కొంతమంది అక్రమ గంజాయి రవాణా చేస్తూ విక్రయాలు జరుపుతారని అన్నారు. గంజాయికి బానిస కావద్దని ఆయన కార్మికులకు సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి పరిశ్రమల పని చేయడానికి కుటుంబ పోషణ కోసం వచ్చి పరిశ్రమలు కార్మికులకు పనిచేస్తూ గంజాయి తదితర నిషేధిత పదార్థాలు అమ్ముతున్నారని పరిశ్రమ ప్రాంతాల్లో ప్రత్యేకంగా నిఘ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు, ఈ కేసును చేదించేందుకు కృషిచేసిన ఎస్ఐ నారాయణ గౌడ్ తో పాటు హెడ్ కానిస్టేబుల్ నర్సింహులు, సిబ్బంది రాజశేఖర్, రాజు, ఆంజనేయులు, వెంకటేష్, విట్టల్‌లను మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి అభినందించారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన ర్యాలీ



**ప్రజానావ, చిన్న శంకరంపేట:**

రామాయంపేట అటవీ శాఖ రేంజ్ పరిధిలోని చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు జరిగితే ఏ విధంగా నివారణ చేయాలనే విషయంపై గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే అటవీశాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అడవిలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఏవిధంగా నివారించాలనే విషయంపై ప్రజలకు అవగాహన కలిగే విధంగా ర్యాలీ నిర్వహించి పలు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో పుష్పవేని, రామాయంపేట ఎఫ్ఆర్‌వో విద్యాసాగర్, డీఆర్వో గీత, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఆషిం, బీట్ ఆఫీసర్లు ప్రశాంత్, వనజ తదితరులు పాల్గొన్నారు.





## అంబులెన్సులను ప్రారంభించిన ఆది

**ప్రజానావ, వేములవాడ:**

ప్రజాపాలన విజయోత్సవల్లో మంగళవారం వేములవాడ ఏరియా ఆస్పత్రిలో నూతనంగా రుద్రంగి, కోనరావుపేట మండలాలకు మంజూరైన అంబులెన్సులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం నేటితో ఏడాది పూర్తి చేసుకుంది అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే వరంగల్‌లో మహిళల కోసం, మహబూబ్‌నగర్ రైతుల పండుగ, పెద్దపల్లిలో బుధవారం యువత కోసం యువ వికాస విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వేములవాడ, సిరిసిల్ల మున్సిపాలిటీల్లో ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలో పనిచేసే సిబ్బందికి హెల్త్ మెగా హెల్త్ క్యాంపు ఏరియా ఆసుపత్రిలో నిర్వహించి అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. రూ.76 కోట్ల ద్వారా రాజన్న భక్తులు ఎంతగానో ఎదురుచూసే ఆలయ విస్తరణకు ఇటీవలే భూమి పూజ నిర్వహించామని, రూ.47 కోట్లతో రోడ్డు వెడల్పు, తిప్పాపూర్ మూడో బ్రిడ్జి నిర్మాణానికి రూ.6కోట్లు నిర్వాసితులకు ఇచ్చి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. రూ.3 కోట్లతో గుడి చెరువు మూలవాగులో మురికి నీరు కలవకుండా నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. మల్కపేట ప్యాకేజ్ 9, మర్రిపల్లి రిజర్వాయర్ కలికోట సూరమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. ప్రజా ప్రభుత్వంలో రైతన్నలకు ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేశామని, ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10లక్షల వరకు పెంపు, 200 యూనిట్లకు ఉచిత కరెంటు హామీలను నెరవేర్చినట్లు గుర్తుచేశారు. ఇప్పటికే రూ.50 కోట్లతో యారన్ డిపో మంజూరు, ఏరియా ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ సేవలు ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. వీటిఅతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్య అందించేలా మేడిపల్లి మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల, రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేయించడం జరిగిందన్నారు. నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు మన ప్రాంతంలో అనేక సబ్‌స్టేషన్లను మంజూరు చేయించడం జరిగిందని చెప్పారు. నియోజకవర్గంలో ఏ రంగాన్ని విస్మరించకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నామని వివరించారు.

## గురుకులాల్లో వసతులు కరువు

**ప్రజానావ, దౌల్తాబాద్ :**

భారతీయ రాష్ట్ర సమితి ఆదేశాల మేరకు సిద్ధిపేట జిల్లా దౌల్తాబాద్ పట్టణ పరిధిలోన మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ (బాలుర) గురుకుల పాఠశాల దౌల్తాబాద్ (లింగరాజపల్లి) కస్తూర్బా బాలికల పాఠశాలను(కేజీబీవీ) హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీలు చేశారు. హాస్టల్ వసతి ఆహారం సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు చదువుకునేందుకు కనీస వసతులను ఇవ్వడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యాడని రాష్ట ప్రధాన కార్యదర్శి సురంపల్లి పర్శరాములు అన్నారు. విద్యార్థులకు కప్పుకోవడానికి దుప్పట్లు, కాస్మెటిక్ రూపాయలను, బూట్లను అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు మండిపడ్డారు. ప్రభుత్వ గురుకులాల్లో చదివే నిరుపేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే విధంగా పరోక్షంగా ప్రభుత్వం పనులు చేయడం జరుగుతుందని పడ్డారు. చదువుకుంటున్న విద్యార్థులకు కనీస వసతులు ఏర్పాటు చేయడంలో పూర్తిగా ఏర్పాటు పూర్తిగా విఫలమైందన్నారు. కనీస వసతులు ఏర్పాటు చేయడంలో పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు కనీస వసతులు ఏర్పాటు చేయకపోవడం మూలంగా ప్రతి పాఠశాలలో డ్రాప్ అవుటు ఏర్పడుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు విద్యకు పెద్దపీట వేసి మెరుగైన వసతులు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దానికి భిన్నంగా అడుగులు వేస్తూ పరోక్షంగా ప్రైవేట్ విద్యాసంస్థలను ప్రోత్సహించినట్లు స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు. విద్యార్థి ,విద్యార్థులకు కనీసం మెనూ ప్రకారం నాణ్యతమైన భోజనాన్ని అందించడం జరుగుతుందని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు యాదగిరి రెడ్డి యాదగిరి, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు సంబారపు నాగరాజు, దుబ్బాక నియోజకవర్గం ఇన్‌చార్జి పాపని సురేష్, పిట్ల రాకేష్, గొల్ల నవీన్, వేణు, చందు, గంగాపూర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ‘సీఎం కప్’లో జిల్లా అగ్రగామిగా నిలవాలి

### అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రపాల్

**ప్రజానావ, మెదక్ బ్యూరో:**





మెదక్ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా 2కే రన్ నిర్వహించారు. క్రీడాకారులు, వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల, విద్యార్థులు, క్రీడాభిమానులతో ఉత్సాహంగా కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తికానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సంబరాలలో భాగంగా మంగళవారం డిసెంబరు మూడవ రోజు మెదక్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా వరకు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్‌ను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన 2కె రన్‌ను అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఉపాధ్యాయులు జిల్లా అధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, క్రీడాకారులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఈనెల 7, 8 తేదీల్లో గ్రామ స్థాయిలో 10 నుండి 12 వ తేదీ వరకు మండల స్థాయిలో 16 నుండి 21 వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఆయా కమిటీల ఆధ్వర్యంలో వివిధ క్రీడా అంశాల్లో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు, తెలిపారు. మెదక్ జిల్లా నుండి ఈ పోటీల్లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. మెదక్ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయితోపాటు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి ప్రాధాన్యత కల్పిస్తుందని మహిళలకు ఉచిత బస్సు అతిపెద్ద విజయం అని, ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ, రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇవన్నీ ప్రజలకు అందిస్తూ రైతాంగానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఈ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మెదక్ జిల్లాలో ఇంత ఘనంగా నిర్వహించడానికి జిల్లా పాలనాధికారులు తీసుకుంటున్న చొరవ అభినందనీయమని అన్నారు.2కె రన్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా ప్రచార నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి దామోదర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, ఎస్సీ సంక్షేమ అధికారి శశికళ, మెదక్ పట్టణ క్రీడాకారులు, క్రీడాభిమానులు వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గురుకులంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

**ప్రజానావ, శామీర్‌పేట:**

క్రీడలు విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని కలుగచేస్తాయని దేహదారుడ్యానికి దొహదపడతాయాన్ని, విద్యార్థుల్లో ఆత్మదైర్యాన్ని నింపుతాయన్నారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర పాఠశాల తుర్కపల్లి క్యాంపస్‌లో బీసీ గురుకుల బాలుర రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలను జెఎస్ తిరుపతి, శ్యామ్ ప్రసాద్ ఐఏఎస్, హైదరాబాద్ ఆర్సివో ఆదిత్య, తుర్కపల్లి ప్రిన్సిపాల్ రవికుమార్, అనిల్‌కుమార్ నాయక్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహాత్మా జ్యోతిబాపూలే బాలుర పాఠశాలల సంయుక్త కార్యదర్శి జాయింట్ సెక్రటరీ తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని, ఆటల్లో గెలుపు ఓటములు సహజం అని ఆయన అన్నారు. విద్యార్థుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు మేడ్చల్ జిల్లా తుర్కపల్లిలోని మహాత్మా జ్యోతి బాపూలే బాలుర హాస్టల్ మైదానంలో నిర్వహించి పోటీలను ప్రారంభించమన్నారు. ఈ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్, నల్గొండ, ఖమ్మం, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నిజాంబాద్ ఉమ్మడి 10 జిల్లాలోని గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపిక కాగా ఒక్కో జిల్లా నుండి 140 విద్యార్థులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. అనంతరం ఆయా జిల్లాల విద్యార్థులు ఫ్లాగ్ మార్చ్ చేయగా అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. ఒలింపిక్ కాగడ జ్యోతిని అన్ని జిల్లాల విద్యార్థులు తీసుకు వచ్చి అతిథికి అందచేయగా ఆయన జ్యోతిని వెలిగించారు. పాఠశాల విద్యార్థుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అక్కడి అతిథులను, అధికారులను, టీచర్లను, విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈ క్రీడా పోటీలు మంగళవారం నుండి శుక్రవారం వరకు నాలుగు రోజులు నిర్వహిస్తున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపరు. కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన పాఠశాల ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిలు, పాఠశాల విద్యార్థులు, మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాలల అధికారులు పాల్గొన్నారు.











## నాణ్యమైన ఆహారం అందజేయాలి

**ప్రజానావ, తూప్రాన్:**

హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జోష్ణ అన్నారు. మంగళవారం ఆమె తూప్రాన్ మున్సిపల్ పరిధి అల్లాపూర్ శివారులో టోల్ గేట్ వద్దనున్న బాలుర గురుకుల స్కూలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గురుకుల హాస్టల్‌స్‌లో నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. కొన్ని హాస్టల్లో అక్కడ ఉండే అధికారులు పర్యవేక్షణలోపించడంతో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఇప్పటినుంచి అలాంటి ఇబ్బందులు కాకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. హాస్టల్లో ఉండే వంటగదిని ఆమె పరిశీలించారు. పిల్లలకు వడ్డించే ఆహార పదార్థాలు అన్ని తాజాగా ఉండేలా చూడాలని సూచించారు. ఆమె వెంట డీఈవో రాధాకిషన్, గురుకుల స్కూల్ ప్రిన్సిపాల్ మురళీ అధికారులు ఉన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రజానావ, తూప్రాన్:**

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. మంగళవారం తూప్రాన్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణతో కలిసి ర్యాలీని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఆఫీస్ నుంచి నర్సాపూర్ చౌరస్తా వరకు జాతీయ జెండాలతో ర్యాలీని చేపట్టారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మహిళా సంఘాల రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, మేనేజర్ రఘువరన్, కౌన్సిలర్లు భగవాన్‌రెడ్డి, మామిడి వెంకటేష్, రవీందర్‌రెడ్డి, శ్రీశైలం గౌడ్, కోడిపాక నారాయణ గుప్తా, రాజు, నాయకులు పల్లెర్ల రవీందర్ గుప్తా, రఘుపతి, నర్సోజి, ఉమర్, అనిల్, విశ్వరాజ్, నాగరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

## జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం




**ప్రజానావ, మేడ్చల్:**

జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని వినాయక్‌నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో మేడ్చల్‌మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రఘునాథస్వామి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేశ్వరి, జిల్లా ఎన్సీడీ ప్రోగ్రామ్ అధికారి, పాల్గొని కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించే విధముగా కాలనీలో ర్యాలీ నిర్వహించారు. డా.రఘునాథస్వామి మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించడంలో సమాజంలో అందరి భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని తెలిపారు. శుభ్రమైన శక్తి వనరుల ప్రోత్సాహం, మరింత చెట్లు నాటడం, వాహన కాలుష్యాన్ని తగ్గించడం వంటి కీలక చర్యలను అమలు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రజలందరూ స్థిరమైన జీవనశైలిని అవలంబించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం డా.మలేశ్వరి మాట్లాడుతూ ఈ ర్యాలీ ప్రజల్లో కాలుష్యం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, పర్యావరణంపై దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు. అలాగే, ప్రజలతో మమేకమై స్థిరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు కృషి చేయాలన్నారు. జాతీయ గాలి కాలుష్య నియంత్రణ దినోత్సవం ప్రజల ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో సమష్టి కృషిని ప్రోత్సహించే చాటుగా నిలవాలనే తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. శోభారాణి, డిప్యూటీ డీఎంహెచ్‌వో కీసర డివిజన్ సత్యవతి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఎన్వీబీడీసీపీ డా.శ్రీదేవి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి సీఈఏ డా.గీతాప్రసాద్, జిల్లా టీకా అధికారిడా. సరస్వతి, డా. పద్మావతి, అసిస్టెంట్ అధికారి డా. కౌశిక్, మెడికల్ ఆఫీసర్ డా. విజయ నిర్మల, డా.వెంకట్, నరేష్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి






**ప్రజానావ, తూప్రాన్:**

వాహనాదారులందరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తూప్రాన్ శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ రామకృష్ణ అన్నారు. మంగళవారం సేఫ్ ఇండియా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా స్టూడెంట్‌స్‌తో కలిసి తూప్రాన్ మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలను గురించి విద్యార్థులు తెలిపారు. యువకులు డ్రగ్స్‌కు బానిసలై జీవితాలు పాడు చేసుకుంటున్నారని వాటి నుండి దూరంగా ఉండాలన్నారు. ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం స్కూల్లో నిర్వహించిన వ్యాసరచన డిబేట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ డీన్ అశోక్, ఎన్‌హెచ్ 44 ఏఎస్‌వో చరణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ శంకుస్థాపన



**ప్రజానావ, మేడ్చల్:**

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో 2.43 కోట్ల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ యూపీహెచ్‌సీ బిల్డింగ్‌కు ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్‌రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ చైర్మన్ దీపాక నర్సింహారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్‌యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహాయాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీవోకు ప్రశంస పత్రం అందజేత

**ప్రజానావ, చిన్న శంకరంపేట:**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఉపాధి హామీ పథకంలో ఏపీ ఉగావిధులు నిర్వహిస్తున్న రాజకుమార్‌కు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అడిషనల్ కలెక్టర్ నగేష్, డీఆర్డీవో శ్రీనివాస్ ప్రశంసా పత్రం అందజేశారు. దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని వికలాంగులకు ఉపాధి హామీలో అత్యధిక పనిదినాలు కల్పించడంతో మండల ఏపీవో రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నాంపల్లి, ఈసీ సంపత్ కుమార్, ఆపరేటర్ స్వప్న, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డిలకు కలెక్టర్ రాహుల్ ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీనివాస్, అడిషనల్ కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సింహగర్జన విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ ర్యాకం శ్రీరాములు

**ప్రజానావ, దౌల్తాబాద్:**

డిసెంబర్ 1 ఆదివారం జరిగిన చలో హైదరాబాద్ మాలల సింహగర్జన బహిరంగ సభకు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన మాల ఆత్మీయ బంధువులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సిద్దిపేట జిల్లా కన్వీనర్ ర్యాకం శ్రీరాములు అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని, అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. వర్గీకరణ జరిగితే పార్లమెంటరీ విధానంలో జరగాలన్నారు. సుప్రీంకోర్టు కూడా రాజ్యాంగానికి లోబడే పనిచేయాలి తప్ప రాజ్యాంగానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చే అధికారం లేదన్నారు. గతంలోనే 2004 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు వర్గీకరణ అమలు చేస్తే అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు కొట్టు వేసింది. ఇప్పుడు వచ్చిన తీర్పు సుప్రీంకోర్టు తీర్పు కాదని మందకృష్ణ మాదిగ, నరేంద్ర మోడి తీర్పు అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు చేపట్టిన సింహగర్జన భారీ బహిరంగ సభకు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేసిన మాల సోదరులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇదే చైతన్యం, ఐక్యమత్యం వర్గీకరణ రద్దయ్యేంత వరకు కొనసాగించాలని, రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు భవిష్యత్ ఉద్యమాన్ని కొనసాగిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు సిద్దిపేట జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మండల యాదగిరి, మిరుదొడ్డి మండల అధ్యక్షులు దార స్వామి, నాయకులు మిందే రమేష్, రమేష్, సుమన్ పాల్గొన్నారు.



## రూ.70 వేల కోట్ల ఆస్తి.. 22 ఏళ్లకే రిటైర్ అయిన భారత క్రికెటర్ తెలుసా?

**ముంబై:** భారత క్రికెట్‌లో ఎక్కువ ఆర్జించిన క్రికెటర్లు ఎవరంటే మనకు మనకు తక్కున గుర్తొచ్చేది సచిన్, ధోని, కోహ్లీలు మాత్రమే. ఈ ముగ్గురు ప్లేయర్లు భారత క్రికెట్ లో తమకంటూ ఓ బ్రాండ్‌ను క్రియేట్ చేసుకుని వందల కోట్లు సంపాదించారు. కేవలం క్రికెట్‌తోనే కాకుండా ఐపీఎల్, వివిధ బ్రాండ్లకు అంబాసిడర్లుగా వ్యవహరించి ఈ మొత్తాన్ని వీరు ఆర్జించారు. అయితే ఈ ముగ్గురిని కాదని 22 ఏళ్లకే క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ఆర్యమన్ బిర్లా రూ.70వేల కోట్ల ఆస్తితో ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెటర్‌గా నిలిచాడు. కుమార మంగళం బిర్లా కుమారుడైన ఆర్యమన్ 2023లో ఆదిత్య బిర్లా గ్రూప్, ఆదిత్య బిర్లా ఫ్యాషన్ రిటైల్ లిమిటెడ్‌లకు డైరెక్టర్‌గా నియమితుయ్యాడు.201718లో రంజీ ట్రోఫీ ఆడటం ద్వారా ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో ఆర్యమన్ అరంగేట్రం చేశాడు. మధ్యప్రదేశ్ తరఫున ఆడిన ఆర్యమన్ తొలి మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో రజత్ పటీదార్‌తో ఓపెనింగ్‌కు 72 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 9 మ్యాచ్‌లు, లిస్ట్‌ఏలో 4 మ్యాచ్‌లు ఆడాడు. ఫస్ట్ క్లాస్‌లో 414 పరుగులు చేశాడు. ఐపీఎల్ 2018 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ ఈ ఆటగాడిని రూ.30లక్షలకు కొనుగోలు చేసింది. రెండేళ్ల పాటు ఆ జట్టుకు ఆడినా తుది జట్టులో స్థానం దక్కించుకోలేదు. 2019 డిసెంబర్‌లో క్రికెట్ నుంచి విరామం తీసుకుంటున్నట్లు ప్రకటించిన అతను తిరిగి క్రికెట్ ఆడలేదు. అనంతరం కుటుంబానికి చెందిన వ్యాపారంలో అడుగుపెట్టిన ఆర్యమన్ బిర్లా అంచెలంచెలుగా ఎదిగాడు. ప్రస్తుతం అతని నెట్ వర్త్ దాదాపు రూ.70వేల కోట్లుపైనే ఉంది. సచిన్ రూ.1100 కోట్లు, కోహ్లీ రూ.900 కోట్లు, ధోని రూ.800 కోట్ల ఆస్తిని కలిగి ఉన్నారు.

## ఆ దిగ్గజ క్రికెటర్ క్యాప్ వేలం.. ఆక్షన్‌లో రూ.2.63 కోట్లు

**సిడ్నీ:** ఆస్ట్రేలియా లెజెండరీ క్రికెటర్ సర్ డాన్ బ్రాడ్‌మాన్ ధరించిన 'బ్యాగీ గ్రీన్' క్యాప్ వేలంలో భారీ ధర పలికింది. సిడ్నీలోని బోన్‌హామ్స్ ఆక్షన్ హౌజ్‌లో మంగళవారం వేలం వేయగా దాదాపు రూ.2.63 కోట్లు పలికింది. ఈ క్యాప్‌ను బ్రాడ్‌మాన్ 194748లో భారత్‌తో మ్యాచ్‌లో ధరించాడు. మరో ప్రత్యేకత ఏంటంటే సొంతగడ్డపై బ్రాడ్‌మాన్‌కు అదే చివరి సిరీస్. ఆ సిరీస్‌లో అతను ఆరు ఇన్నింగ్స్‌ల్లో ఒక డబుల్ సెంచరీ, రెండు శతకాలతో 715 రన్స్ చేశాడు. అదే సిరీస్‌లో 100వ ఫస్ట్ క్లాస్ సెంచరీ నమోదు చేశాడు.ఆ క్యాప్ దాదాపు 80 ఏళ్ల నాటిది. వేలంలో క్యాప్ కోసం పోటీపడ్డారు. 10 నిమిషాలపాటు సాగిన ఆక్షన్‌లో క్యాప్ విలువ 1.35 కోట్ల నుంచి రూ. 2.11 కోట్లకు చేరింది. బయ్యర్ ప్రీమియర్ చార్జీలతో కలుపుకుని దాని విలువ రూ.2.63 కోట్లు. బ్రాడ్‌మాన్ క్యాప్‌ను వేలం వేయడం ఇదే మొదటిసారి కాదు. అరంగేట్ర టెస్టు మ్యాచ్‌లో అతను ధరించిన క్యాప్‌ను 2020లో వేలం వేయగా ఆస్ట్రేలియా వ్యాపారవేత్త రూ 2.87 కోట్లకు దక్కించుకున్నాడు. ఆసిస్‌కు 20 ఏళ్లపాటు ప్రాతినిధ్యం వహించిన బ్రాడ్‌మాన్ 192848 మధ్య 52 టెస్టుల్లో 6,996 రన్స్ చేశాడు. బ్యాటింగ్ అవరేజ్ 99.94తో రిటైర్మెంట్ ప్రకటించడం గమనార్హం. అలాగే, అతని పేరిట ఉన్న సుదీర్ఘ ఫార్మాట్‌లో అత్యధిక డబుల్ సెంచరీలు(12) రికార్డు ఇప్పటికీ చెక్కుచెదరలేదు.



# అచ్రేకర్ సార్.. ఓ ఆల్ రౌండర్



**ముంబై:** తన చిన్ననాటి గురువు రమాకాంత్ అచ్రేకర్ ఆల్ రౌండర్ అని, అన్ని వస్తువులు దొరికే జనరల్ స్టోర్ లాంటి వారని దిగ్గజ క్రికెటర్ సచిన్ తెందూల్కర్ అన్నారు. కేవలం క్రికెట్ గురించి మాత్రమే కాకుండా జీవితంలో అవసరమైన అన్ని విషయాలను బోధించేవారని గుర్తు చేసుకున్నారు. ముంబయిలోని ప్రసిద్ధ శివాజీ పార్క్ 5వ నెంబర్ గేటు సమీపంలో ఏర్పాటు చేసిన అచ్రేకర్ స్మారక చిహ్నాన్ని సచిన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తన చిన్ననాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. అచ్రేకర్ దగ్గర శిక్షణ పొందిన వారు ఎలాంటి కఠిన పరిస్థితులు ఎదురైనా ఒత్తిడికి గురి కాబోరని అన్నారు. ''మన దగ్గరున్న వస్తువులను గౌరవించమని ఆయన చెప్పేవారు. సొంతంగా రోలింగ్ చేసి, పిచ్‌పై నీళ్లు చల్లి ప్రాక్టీస్‌కి మైదానాన్ని సిద్ధం చేసుకోమని చెప్పేవాళ్లు. ఇందులో ఉన్న సంతోషం వీధిలో క్రికెట్ ఆడుతున్న చిన్నారులకు బాగా తెలుస్తుంది. వికెట్లు పాతిన తర్వాత నీరు పోస్తుంటే ఎలా ఇంకిపోతుందో ఆయన చెప్పిన విషయాలు కూడా మా మెదడుల్లో అలా ఇంకిపోయేవి. ఆటగాళ్లకు ఏవిధంగా బోధించాలన్న దానిపై ఆయనకు ప్రత్యేకమైన విజన్ ఉండేది. శిక్షణార్థులకు ఆయన మొట్టమొదటగా చెప్పే అంశం క్రికెట్ కిట్‌ను గౌరవించడం. మనం ఇప్పుడు మైదానంలో ఉన్నామంటే దానికి కారణం 'కిట్'. దానిని ఎప్పుడూ గౌరవించాలని చెప్పేవారు. ప్రస్తుత ఆటగాళ్లకు కూడా ఇదే విషయాన్ని నేను చెబుతుంటా. కిట్‌ను ఎక్కడపడితే అక్కడ పడేయొద్దు. మన కోపాన్ని కిట్‌పై చూపించొద్దు. నేను ఇవాళ ఈ స్థితిలో ఉన్నానంటే అందుకు క్రికెట్ కిట్టే కారణం. నా గురువు నాకు చెప్పిన ఈ విషయాన్ని నవతరం క్రికెటర్లకు చెబుతూనే ఉంటా. అచ్రేకర్ సార్ కళ్లతోనే ఎన్నో విషయాలు చెప్పేవారు. ఆయన బాడీ లాంగ్వేజ్‌ను అర్థం చేసుకునేందుకు మేమంతా ప్రయత్నించేవాళ్లం. బాగా ఆడావని నన్ను ఎప్పుడూ ఆయన అనలేదు. కొన్నిసార్లు మ్యాచ్ అయిపోయిన తర్వాత వడాపావ్ కొనుక్కునేందుకు డబ్బులిచ్చేవారు. మా ఇద్దరి మధ్య ఒకరకమైన అనుబంధం ఉండేది'' అని సచిన్ గుర్తు చేసుకున్నారు.సచిన్ చిన్ననాటి కోచ్ అయిన రమాకాంత్ అచ్రేకర్.. తెందూల్కర్ దిగ్గజ క్రికెటర్‌గా ఎదగడంలో కీలకపాత్ర పోషించారు. అచ్రేకర్‌ను భారత ప్రభుత్వం ప్రసిద్ధ ద్రోణాచార్య అవార్డుతో సత్కరించింది. 87 ఏళ్ల వయసులో జనవరి 2, 2019న ఆయన కన్నుమూశారు. భారత మాజీ క్రికెటర్లు రామ్‌నాథ్ పార్కర్, ఏక్‌నాథ్ సోల్కర్, బల్విందర్ సింగ్ సంధు, లాల్‌చంద్ రాజ్‌పుత్, చంద్రకాంత్ పండిత్, ప్రవీణ్ ఆమ్రే, వినోద్ కాంబ్లీ, సమీర్ డిఘే, సంజయ్ బంగర్, పరాస్ మాంబ్రే, రమేష్ పొవార్, అజిత్ అగార్కర్, సాయిరాజ్ బహుతులే కూడా రమాకాంత్ అచ్రేకర్ శిష్యులే.



## రేసు రసవత్తరం.. డబ్ల్యూటీసీలో మారిన ఫైనల్ సమీకరణాలు

**దుబాయ్:** వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 202325 సైకిల్‌లో టెస్టులు ముగుస్తున్న కొద్దీ ఫైనల్ రేసు మరింత రసవత్తరమవుతోంది. టాప్2లో నిలిచేందుకు ఏకంగా ఐదు జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. మరో 15 టెస్టులు మిగిలున్న ఈ సైకిల్‌లో ఇప్పటి వరకూ ఏ ఒక్క జట్టూ ఫైనల్ బెర్తును ఖాయం చేసుకోలేదు. ప్రస్తుతం టీమ్‌ఇండియా అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ రాబోయే టెస్టులలో గెలవడం ఆ జట్టుకు కీలకం. భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, శ్రీలంక, న్యూజిలాండ్.. ఫైనల్ బెర్తు కోసం పోటీ పడుతున్నాయి. భారత్‌తో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన కివీస్.. స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడు టెస్టుల సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను ఓడటం.. పెర్త్ టెస్టులో భారత్ భారీ విజయం, దక్షిణాఫ్రికా.. శ్రీలంకను చిత్తుగా ఓడించిన నేపథ్యంలో ఫైనల్ సమీకరణాలు మళ్లీ మారాయి.

**భారత్‌కు మంచిదే..**

స్వదేశంలో కివీస్ చేతిలో క్లీన్‌స్వీప్ ఎదుర్కొని ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే ముందు డబ్ల్యూటీసీ ఫైనల్ చేరాలంటే భారత్ కచ్చితంగా 40తో సిరీస్‌ను గెలవాల్సిన పరిస్థితి. కానీ పెర్త్ టెస్టులో 295 పరుగుల తేడాతో గెలిచి రోహిత్ సేన డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో మళ్లీ 61.11 శాతంతో అగ్రస్థానంలోకి దూసుకొచ్చింది. ఈ సైకిల్‌లో మరో 4 మ్యాచ్‌లు ఆడనున్న భారత్.. సిరీస్‌ను 41, 30తో గెలిచినా.. 22తో డ్రా అయినా ఫైనల్ చేరే అవకాశాలున్నాయి. ఆస్ట్రేలియాను 30తో ఓడిస్తే భారత్.. 62.28 పాయింట్లతో డబ్ల్యూటీసీని ముగిస్తుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 22తో డ్రా అయినా టీమ్‌ఇండియా ఫైనల్ చేరుతుంది. అయితే ఇలా జరగాలంటే శ్రీలంకతో జరుగుతున్న సిరీస్‌ను దక్షిణాఫ్రికా 20తో గెలవాలి. ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరిగే రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను శ్రీలంక.. 10తో గెలిస్తే భారత్ మూడోసారి ఫైనల్ చేరడానికి ఆస్కారముంటుంది.

**రేసులోకి వచ్చిన సఫారీలు..**

డర్బన్ టెస్టులో లంకను చిత్తుచిత్తుగా ఓడించడం దక్షిణాఫ్రికాకు కలిసొచ్చింది. ప్రస్తుతం ఆ జట్టు భారత్ తర్వాత 59.26 శాతం పాయింట్లతో రెండో స్థానాన నిలిచింది. ప్రస్తుత సైకిల్‌లో ఆ జట్టు శ్రీలంకతో మరో టెస్టు, పాకిస్థాన్‌తో రెండు (రెండూ స్వదేశంలోనే) ఆడాల్సి ఉంది. ఈ మూడింటిలో రెండు గెలిస్తే టాప్2లో (ఆస్ట్రేలియా ఫలితాలపై ఇది ఆధారపడి ఉంటుంది) నిలుస్తుంది. ఒకవేళ భారత్.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని దక్కించుకుని.. స్వదేశంలో శ్రీలంక, ఆస్ట్రేలియాను మట్టికరిపిస్తే అప్పుడు టాప్2 జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొనే అవకాశముంది.

**ఆసీస్‌కు సంకట స్థితి..**

పెర్త్ టెస్టు ఓటమి, సఫారీల భారీ గెలుపుతో ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు దెబ్బతిన్నాయి. ఈ సైకిల్‌లో కంగారూలు మరో ఆరు మ్యాచ్‌లు (ఇండియాతో 4, శ్రీలంకతో 2) ఆడాల్సి ఉంది. వీటిలో నాలుగు మ్యాచ్‌లు గెలిస్తే ఇతర ఫలితాలతో సంబంధం లేకుండా ఆ జట్టు వరుసగా రెండోసారి ఫైనల్ చేరుతుంది. భారత్‌తో సిరీస్‌ను 32తో కోల్పోయినా శ్రీలంకను 20తో ఓడిస్తే ఆ జట్టు టాప్2లో నిలుస్తుంది. కానీ స్పిన్ పిచ్‌లపై లంకేయులను నిలువరించడం అంత తేలిక కాదు.

**లంకకూ ఓ అవకాశం..**

సఫారీలతో తొలి టెస్టు ఓటమి లంక అవకాశాలను దెబ్బతీసినా వాళ్లకింకా తలుపులు మూసుకుపోలేదు. ఆ జట్టు మరో మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా అందులో రెండు సొంతగడ్డపై ఆడేవే. స్వదేశంలో 10తో ఆసీస్‌ను నిలువరించినా ఫైనల్ రేసులో ఉండటానికి చాన్స్ ఉంది.



## ఆసియా కప్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లిన యువ భారత్

**ఒమన్:** భారత పురుషుల జూనియర్ హాకీ జట్టు హ్యాట్రిక్ ఆసియా కప్‌పై కన్నేసింది. ఒమన్‌లో జరుగుతున్న హాకీ పురుషుల జూనియర్ ఆసియా కప్ టోర్నీలో ఫైనల్‌కు దూసుకెళ్లింది. సెమీస్‌లో మలేసియాను చిత్తు చేసి వరుసగా మూడోసారి, మొత్తంగా 7వ సారి ఫైనల్‌కు చేరుకుంది. బుధవారం జరిగే టైటిల్ పోరులో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో తలపడనుంది. ఇరు జట్లు ఫైనల్‌లో ఎదురుపడటం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం.టోర్నీలో యువ భారత్ జైత్రయాత్ర కొనసాగిస్తున్నది. గ్రూపు దశను అజేయంగా ముగించగా.. సెమీస్‌లోనూ అదే జోరు ప్రదర్శించింది.మంగళవారం జరిగిన సెమీస్‌లో మలేసియాపై 1-3తేడాతో విజయం సాధించింది. మ్యాచ్‌లో భారత జట్టు స్పష్టమైన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. దిల్‌రాజ్ 10వ నిమిషంలోనే చేసిన గోల్‌తో జట్టు ఖాతా తెరిచింది. అనంతరం 45వ నిమిషంలో రోహిత్, 52వ నిమిషంలో శార్దా గోల్స్ చేయడంతో 3-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. మరో మూడు నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా మలేసియా తరఫున కమరుద్దీన్ 57వ నిమిషంలో గోల్ చేశాడు. మ్యాచ్‌లో ఆ జట్టుకే అదే ఏకైక గోల్. టోర్నీలో రికార్డు టైటిల్స్(4)తో భారత్ ఎదురులేని జట్టుగా ఉన్నది. పాక్‌పై కూడా మంచి భారత్‌దే ఆధిపత్యం. ఇప్పటివరకు ఐదుసార్లు టైటిల్ పోరులో తలపడగా.. నాలుగుసార్లు విజేతగా నిలిచింది. ఈ సారి కూడా పాక్‌ను చిత్తు చేసి 5వ టైటిల్ ఖాతాలో వేసుకోవాలని ఉవ్విళ్లూరుతున్నది.



## కోహ్లీకి గాయం? సెకండ్ టెస్ట్ నుంచి ఔట్!

**అడిలైడ్:** ఈ నెల 6 నుంచి ఆడిలైడ్‌లో భారత్‌ఆస్ట్రేలియా రెండో టెస్ట్‌లో తలపడనున్నాయి. అయితే ప్రాక్టీస్ సందర్భంగా మోకాలికి గాయం కారణంగా బ్యాండేజ్ వేసుకుని కోహ్లి కనిపించాడు. తాజా ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఈ ఫొటో చూసిన అభిమానులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. అయితే కోహ్లీ మోకాలికి కట్టుతోనే నెట్ ప్రాక్టీస్ చేశాడు. పింక్ బాల్స్‌తో బ్యాటింగ్ చేస్తూ కనిపించాడు. ఎలాంటి ఇబ్బందికి గురికాలేదు. కోహ్లీ సెకండ్ టెస్ట్ వరకు ఫుల్ ఫిట్‌గా ఉండాలని మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.పెర్త్ టెస్ట్‌లో విరాట్ అద్భుతమైన సెంచరీతో రాణించి జట్టు చారిత్రాత్మక విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే ఆస్ట్రేలియా ప్రైమ్ మినిస్టర్స్ 11 జట్టుతో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో కోహ్లీ ఆడలేదు. అడిలైడ్‌లో 8 ఇన్నింగ్స్‌లు ఆడిన కోహ్లీ 63.62 యావరేజ్‌తో 509 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, ఒక అర్థ శతకం ఉన్నాయి. మరో సెంచరీ చేస్తే ఈ వేదికలో అత్యధిక సెంచరీలు చేసిన విదేశీ ఆటగాళ్ల జాబితాలో కోహ్లీ టాప్‌లో నిలవనున్నాడు. ఒక వేళ కోహ్లీ ఈ మ్యాచ్‌కు దూరమైతే భారత్‌కు బిగ్ షాక్ అని చెప్పొచ్చు.

## ఐపీఎల్ వేలంలో రూ. 11 కోట్లు.. తొలిసారిగా స్పందించిన జితేశ్

**ముంబై:** ఐపీఎల్ వేలంలో భారత యువ వికెట్ కీపర్ జితేశ్ శర్మకు భారీ ధర పలికిన విషయం తెలిసిందే. 2022 వేలంలో పంజాబ్ అతన్ని కేవలం రూ.20 లక్షలకే దక్కించుకోగా.. ఈ సారి వేలంలో అతని విలువ భారీగా పెరిగింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) ఏకంగా రూ.11 కోట్లకు కొనుగోలు చేసింది. వేలంలో భారీ ధర దక్కడంపై జితేశ్ తాజాగా స్పందించాడు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకు డబ్బు ముఖ్యం కాదని, క్రికెట్ ఆడటమే తన పని తెలిపాడు. 'వేలంలో ఏం ఆశించలేదు. స్వేచ్ఛగా, నన్ను నేను నిరూపించుకునే జట్టులో మాత్రమే చేరాలని ప్రార్థించా. ఆర్సీబీ నాకు సరైన జట్టు. నా విలువ రూ.11 కోట్లు అనేది నాపై ఎలాంటి ఒత్తిడి కలిగించదు. ఆర్సీబీ నా పెట్టుకున్న నమ్మకం నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.' అని చెప్పాడు.



అలాగే, కోహ్లీ ఎప్పుడూ ఎనర్జిటిక్‌గా, ఉత్సాహంగా ఉంటాడని, అతనితో ఆడటం వల్ల తన మెరుగుపర్చుకోవచ్చని తెలిపాడు. నిలకడగా రాణించడం, ఫిట్‌నెస్ విషయాలను కోహ్లీ నుంచి చేర్చుకోవడానికి ప్రయత్నిస్తానని చెప్పుకొచ్చాడు.

# అడిలైడ్ టెస్టు.. రోహిత్ స్థానం ఎక్కడ?

**అడిలైడ్:** ఆస్ట్రేలియాతో బోర్డర్‌గావస్కర్ ట్రోఫీలో తొలి టెస్టుకు కెప్టెన్ రోహిత్ శర్మ ఆడలేకపోయాడు. తనయుడు జన్మించడంతో ఆలస్యంగా కంగారూ గడ్డపై అడుగుపెట్టిన అతడు ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్‌తో రెండు రోజుల మ్యాచ్‌లోనూ పాల్గొన్నాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ మిడిలార్డర్‌లో బరిలో దిగాడు. అడిలైడ్‌లో డేనైట్‌గా జరిగే రెండో టెస్టులోనూ రోహిత్ మిడిలార్డర్‌లోనే ఆడతాడా? తన స్థానాన్ని రాహుల్‌కు త్యాగం చేస్తాడా? లేక ఎప్పటిలాగే ఇన్నింగ్స్‌ను ఆరంభిస్తాడా?


రోహిత్ స్థానం ఓపెనింగ్.. కానీ అతడు ఆలస్యంగా ఆస్ట్రేలియాకు రావడంతో తొలి టెస్టులో యశస్వి జైస్వాల్‌తో కలిసి కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్ ఆరంభించాడు. ఈ జోడీ గొప్పగా క్లిక్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో రాణించలేకపోయినా రెండో ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ భాగస్వామ్యంతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. విజయవంతమైన ఈ జోడీని రెండో టెస్టులో మేనేజ్‌మెంట్ మార్చే అవకాశం లేకపోవచ్చు. దీంతో ఆలస్యంగా జట్టును కలుసుకున్న రోహిత్ మూడో స్థానంలో రావాల్సి ఉంటుంది. లేకపోతే మిడిలార్డర్‌లో బరిలో దిగాల్సి రావొచ్చు. బొటను వేలి గాయంతో మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ తొలి టెస్టులో ఆడలేకపోయాడు. ఇప్పుడు అతడు కూడా అందుబాటులోకి వచ్చాడు. ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్‌తో మ్యాచ్‌లో బరిలో దిగిన అతడు అర్ధసెంచరీతో ఫామ్ చాటుకున్నాడు. గిల్ సాధారణంగా మూడో స్థానంలో ఆడతాడు. మరి రోహిత్ తుది జట్టులోకి వస్తే గిల్‌ను అదే స్థానంలో కొనసాగిస్తారా లేక రోహిత్‌ను ఆ స్థానంలో దించి శుభ్‌మన్‌ను మిడిలార్డర్‌లోకి పంపుతారా అన్నది ఆసక్తికరం.అయితే గులాబి బంతితో.. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో జరిగే రెండో టెస్టు భారత బ్యాటర్లకు పరీక్ష పెట్టనుంది. ముఖ్యంగా టిల్ట్ అవర్‌లో క్రీజులో నిలవడం చాలా కీలకం. ఈ నేపథ్యంలో రోహిత్‌తో పోలిస్తే మంచి టెక్నిక్ ఉన్న శుభ్‌మన్‌నే మూడో స్థానంలో పంపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే చాన్నాళ్ల తర్వాత రోహిత్‌ను మిడిలార్డర్‌లో చూడొచ్చు. కెరీర్ ఆరంభంలో అతడు 5, 6 స్థానాల్లోనే బ్యాటింగ్‌కు వచ్చేవాడు. ఓపెనర్‌గా ప్రమోషన్ వచ్చిన తర్వాత విజయవంతమయ్యాడు. అతడు ఈ స్థానంలోనే ఎక్కువ పరుగులు సాధించాడు. అనుభవజ్ఞుడైన రోహిత్ లోయర్ ఆర్డర్‌లో దిగితే జట్టుకు మేలు చేస్తుందని క్రికెట్ పండితులు అంటున్నారు. మరి తన ఓపెనింగ్ స్లాట్‌ను అతడు త్యాగం చేస్తాడా అన్నదే ఆసక్తికరం.



**రోహిత్ ఓపెనింగ్‌కు వస్తే..**

మరి ఎప్పటిలాగే రోహిత్ కొత్త బంతిని ఎదుర్కోవాలని నిర్ణయించుకుంటే భారత జట్టు కూర్పు భిన్నంగా ఉండబోతోంది. తొలి టెస్టులో ఇన్నింగ్స్ ఆరంభించిన కేఎల్ రాహుల్ ఎప్పటిలాగే మిడిలార్డర్‌లో ఆడే అవకాశం ఉంది. పెర్త్ టెస్టులో మూడో స్థానంలో బరిలో దిగిన దేవ్‌దత్ పడిక్కల్ రాణించలేకపోయాడు. ఇప్పుడా స్థానాన్ని ఎప్పటిలాగే శుభ్‌మన్ గిల్ భర్తీ చేసే అవకాశాలున్నాయి. మరోవైపు గత కొంతకాలంగా రాహుల్ ఫామ్‌లో లేడు. పెర్త్ టెస్టుతోనే అతడు ఓపెనర్‌గా దిగి రాణించాడు. మళ్లీ మిడిలార్డర్‌కు వెళ్లే అదే ఫామ్‌ను కొనసాగించగలడా అన్నదే చూడాలి. పెర్త్ టెస్టులో ఆరో స్థానంలో వచ్చిన ధ్రువ్ జురెల్ రాణించలేకపోయాడు. రెండో టెస్టులో రోహిత్ లేదా రాహుల్ ఆ స్థానంలో బరిలో దిగాల్సి ఉంటుంది. రోహిత్ ఆడితే ఓపెనర్‌గా బరిలో దిగే అవకాశాలే ఎక్కువ. కానీ అంచనాలకు భిన్నంగా ఆస్ట్రేలియా పీఎం ఎలెవన్ మ్యాచ్‌లో రోహిత్ మిడిలార్డర్‌లో ఆడాడు. దీన్నిబట్టి చూస్తే రెండో టెస్టులోనూ డౌన్ ది ఆర్డర్‌లోనే బరిలో దిగే అవకాశాలున్నాయి. మరి ఈ కొత్త కూర్పు వల్ల భారత జట్టుకు ఎలాంటి మేలు కలుగుతుందో చూడాలి.

## డబ్ల్యూటీసీ ఫైనల్ వేళ షాకింగ్ పరిణామం.. న్యూజిలాండ్, ఇంగ్లాండ్‌లకు చెరో 3 పాయింట్లు కట్



**క్రైస్ట్‌చర్చ్:** వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) ఫైనల్ రేస్‌లో పోటీ తీవ్రతరం అవుతున్న వేళ న్యూజిలాండ్, ఇంగ్లాండ్‌లకు ఊహించని షాక్ తగిలింది. మూడు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా తొలి టెస్ట్ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా ఈ రెండు జట్లకు చెరో మూడు పాయింట్లను ఐసీసీ కోత విధించింది. క్రైస్ట్ చర్చ్‌లో జరిగిన తొలి టెస్ట్‌లో రెండు జట్లు ఓవర్ రేట్‌ను కొనసాగించడంలో విఫలం అయ్యాయని ఐసీసీ పేర్కొంది. రెండు జట్లకు తమ మ్యాచ్ ఫీజులో 15 శాతాన్ని కోతగా విధించినట్లు ఐసీసీ స్పష్టం చేసింది. నిర్ణీత సమయానికి మూడు ఓవర్లు వెనకబడ్డ రెండు జట్లకు ఒక్కో ఓవర్‌కు ఒక పాయింట్ చొప్పున మొత్తం మూడు పాయింట్లను కట్ చేసింది. తొలి టెస్ట్‌లో గెలిచిన ఇంగ్లాండ్ ఇప్పటికే డబ్ల్యూటీసీ ఫైనల్ రేస్ నుంచి నిష్క్రమించింది. డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో ఉన్న న్యూజిలాండ్ అవకాశాల మీద తాజా పరిణామం భారీ ఎఫెక్ట్ చూపనుంది. మూడు పాయింట్లను ఐసీసీ కోత విధించడంతో టేబుల్‌లో న్యూజిలాండ్ నాలుగో స్థానం నుంచి ఐదో స్థానానికి పడిపోయింది. పెనాల్టీ కారణంగా ప్రస్తుతం న్యూజిలాండ్ 47.92 పాయింట్లతో కొనసాగుతోంది. ఇంగ్లాండ్‌తో మిగిలిన రెండు టెస్టులను న్యూజిలాండ్ గెలిస్తే.. 55.36 పాయింట్లు సాధిస్తుంది. అయిన ఆ జట్టు డబ్ల్యూటీసీ ఫైనల్ భవితవ్యం ఇతర జట్లు ఆడే మ్యాచ్‌లపైనే ఆధారపడి ఉంటుంది.

అందరి మనస్తత్వాలు ఒకలా ఉండవు. కొంతమంది మనసులో ఉన్న విషయాలేవీ దాచుకోకుండా చెబితే. మరికొంతమంది చెప్పాలనుకునేవి కూడా చెప్పలేరు. ఇలాంటివారిని ఇంట్రోవర్ట్స్ అంటారు. అయితే, వీరిలో కూడా కొన్ని హిడెన్ టాలెంట్స్ ఉంటాయి. అవేంటో తెలుసుకోండి.

# తక్కువ మాట్లాడేవారు ఈ విషయాల్లో గ్రేట్

### సెల్ఫ్ అవేర్..

- తక్కువగా మాట్లాడే వారు వారి గురించి వారి పాజిటీవ్ అంశాల గురించి బాగా తెలిసి ఉంటుంది. దీంతో ఏ విషయంలోనైనా మంచి నిర్ణయాలు తీసుకుంటారు. ఆ పనులు చక్కగా పూర్తి చేస్తారు.

### క్రియేటివిటీ..

- వేరేవారికంటే తక్కువగా మాట్లాడేవారు క్రియేటివిటీగా ఉంటారు. వారి లోన్లీనెస్, ఇమాజినేషన్, క్రియేటివిటినీ మరింత డెవలప్ అయ్యేలా చేస్తుంది. దీంతో మిగతావారికంటే చాలా క్రియేటివిటీగా ఉంటారు.

### సరిగ్గా మాట్లాడడం..

- అదే విధంగా, తక్కువగా మాట్లాడేవారు.. మాట్లాడే కొన్ని విషయాలైనా సరిగ్గా ఆలోచించి మాట్లాడతారు. ఈ మాటలు మరింత పవర్‌ఫుల్‌గా ఉంటాయి. పాయింట్ టూ పాయింట్ మాట్లాడతారు.

### ఎక్కువగా వినడం..

- తక్కువగా మాట్లాడేవారిని మనం గమనిస్తే ఎక్కువగా వింటారు. ఏదైనా విషయం చెప్పాలనుకుంటే వీరికి చెప్పొచ్చు. వీరు పూర్తి వివరాలన్నీ తెలుసుకుని అర్థం చేసుకుంటారు. ఆ తర్వాతే స్పందిస్తారు.

### వీటితో పాటు..

- తక్కువగా మాట్లాడేవారికి ఓపిక ఎక్కువగా ఉంటుంది. ఎలాంటి తప్పులు జరగకముందే వాటిని గుర్తించి సరిచేస్తారు. వారు ఇతరులతో కనెక్ట్ అవ్వరు. అయితే మాత్రం చాలా బాగా కనెక్ట్ అవుతారు.



# 3 నెలలు ఇలా చేస్తే పొట్ట మాయం



ఇప్పుడు ఆడ మగ తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ఊబకాయం. పొట్ట చుట్టూ కొవ్వు చేరి బాన కడుపుతో బయటకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్న వారు బోలెడు మంది ఉన్నారు. ముఖ్యంగా మహిళల్లో కూడా ఈ పొట్ట సమస్య ఎక్కువగా ఉంటుంది.

**మహిళల్లో పొట్ట సమస్య**

శారీరక శ్రమ లేకపోవడం, ఆఫీసుల్లోనూ, ప్రయాణాలలోనూ గంటల తరబడి కూర్చొని ప్రయాణం చేయడం సరిగ్గా నిద్రపోకపోవడం, అనవసరపు టెన్షన్లు, ఆహారంలో ఎక్కువ మొత్తంలో కార్బోహైడ్రేట్లు తీసుకోవడం వల్ల ఈ పొట్ట సమస్యను మహిళలు ఎదుర్కొంటున్నారు. మహిళల్లో ఈ పొట్ట తగ్గాలంటే ఏం చేయాలి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం.

పొట్ట తగ్గాలంటే మహిళలు చెయ్యాల్సింది ఇదే మహిళల్లో పొట్ట తగ్గాలంటే ముందు లైఫ్ స్టైల్ చేంజ్ చేసుకోవాలి. ప్రతిరోజు కనీసం ఒక అరగంట పాటు అయినా శారీరక శ్రమ ఉండాలి. ప్రతిరోజు వ్యాయామం చేయడానికి సమయం కేటాయించుకోగలగాలి. కచ్చితంగా ప్రతిరోజు 8 గంటల పాటు నిద్రపోవాలి. వారంలో మూడు రోజులపాటు ఏరోబిక్ ఎక్సర్సైజులు, మిగతా రెండు రోజులు బరువులు ఎత్తే, శక్తినిచ్చే శారీరక వ్యాయామాలు చేయాలి. ఆహారంలో ఇవి తినకండి.. పొట్ట పెరుగుతుంది శారీరక వ్యాయామంతో పొట్ట చుట్టూ పేర్కొన్న కొవ్వు చాలా వరకు తగ్గుతుంది. ప్రతిరోజు సమయానుకూలంగా నిద్రపోతే శరీరంలోని మెటబాలిజం పెరుగుతుంది. అన్నిటికంటే ముఖ్యంగా ఆహారం విషయానికి వస్తే స్వీట్లు, కేకులు, చక్కెర, బెల్లంతో తయారు చేసిన పదార్థాలు తీసుకోకూడదు. పిండి పదార్థాలు ఎక్కువగా ఉండే పాలిష్ చేసిన బియ్యం, అటుకులు వంటి వాటిని ఆహారంలో తీసుకోవడం తగ్గించాలి.

ఆహారంలో ఇవి ఉండేలా చూసుకోవాలి.. పొట్ట తగ్గుతుంది తీసుకునే ఆహారంలో ప్రోటీన్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. అన్నం తక్కువ క్వాంటిటీలో తినాలి. దాని బదులు పప్పులు, తృణధాన్యాలు, సలాడ్లు ఎక్కువగా తీసుకోవాలి. ఆహారం తీసుకోవడానికి ఒక పూట తృణధాన్యాలతో తయారు చేసిన ఆహారాన్ని మరొక పూట పప్పు దినుసులతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే పొట్ట బాగా తగ్గుతుంది.

మూడు నెలలు చేస్తే బెస్ట్ రిజల్ట్స్ మూడు నెలల పాటు ఈ విధానాన్ని పాటిస్తే మీ లైఫ్ స్టైల్ ను ఈ విధంగా చేంజ్ చేసుకుంటే పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు తగ్గడం మాత్రమే కాకుండా మీ ఆరోగ్యం కూడా బాగా ఉంటుంది శరీరకంగా మీ ఉత్సాహం పెరుగుతుంది.





# ఆరోగ్యమే కాదు అందం కూడా

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. అటువంటి ఆరోగ్యం కోసం మనం మంచి ఆహారపు అలవాట్లు చేసుకుంటే ప్రయోజనం కలుగుతుంది. ప్రతిరోజు మనం మన ఆహారంలో కొన్ని రకాల జ్యూస్ లు తాగితే లాభం చేకూరుతుంది. అలాంటి వాటిలో బీట్ రూట్ జ్యూస్ ఒకటి. బీట్ రూట్ దుంప రకానికి చెందినది.

**బీట్ రూట్ తో ఆరోగ్య ప్రయోజనాలు**

ప్రతిరోజు మనం బీట్ రూట్ జ్యూస్ తాగితే చాలా ఆరోగ్యంగా ఉంటామని డాక్టర్లు చెబుతున్నారు. బీట్ రూట్ లో ఉండే పోషకాలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని సూచిస్తున్నారు. బీట్ రూట్ రంగు ఏ విధంగా ఉంటుందో దాని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు కూడా అంతే బాగుంటాయి. బరువు తగ్గాలి అనుకున్నా, రక్తహీనత పోవాలన్నా, గుండె సమస్యల నుంచి బయట పడాలన్న ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచిది.

**అనేక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం**

చాలామంది సెలబ్రిటీస్ ప్రతిరోజు బీట్ రూట్ జ్యూస్ తాగుతారు. బీట్ రూట్ లో ఉండే పోషకాలు విటమిన్ ఏ, విటమిన్ సి, క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం తో పాటు అనేక పోషకాలు మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. బీట్ రూట్ జ్యూస్ తాగే వారిలో గుండె పనితీరు మెరుగు పడుతుంది. బీట్ రూట్ జ్యూస్ గుండె సమస్యలను తగ్గించడమే కాకుండా, హైబీపీ తదితర సమస్యల నుంచి కూడా ఉపశమనం ఇస్తుంది.

**చర్మ ఆరోగ్యానికి బీట్ రూట్**

ఎముకలను దృఢంగా ఉంచే శక్తి బీట్ రూట్ జ్యూస్ లో ఉంది. మన చర్మాన్ని కాంతివంతం చేయడానికి బీట్ రూట్ జ్యూస్ ఎంతో సహాయపడుతుంది. గోళ్ళు, వెంట్రుకలు ఆరోగ్యంగా ఉండాలంటే కూడా బీట్ రూట్ జ్యూస్ తాగితే మంచిది. శారీరక దృఢత్వం కోసం బీట్ రూట్ జ్యూస్ తాగినట్లయితే మంచి ప్రయోజనం ఉంటుంది. దీని వల్ల రక్తహీనత సమస్య తగ్గుతుంది.

**బీట్ రూట్ జ్యూస్ తాగితే బరువుకు చెక్**

రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. మన కాలేయాన్ని డిటాక్సిఫై చేస్తుంది బీట్ రూట్ జ్యూస్. ప్రతిరోజు ఒక గ్లాసు బీట్ రూట్ జ్యూస్ తాగితే శరీరంలో కొవ్వు కరుగుతుందని డైటీషియన్లు చెబుతున్నారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా బీట్ రూట్ జ్యూస్ ను తాగటం అలవాటు చేసుకోవాలి. బీట్ రూట్ జ్యూస్ తాగడం వల్ల మలబద్ధకం కూడా తగ్గుతుంది.

**బీట్ రూట్ తో జ్ఞాపకశక్తి**

మన శరీరానికి కావలసిన శక్తిని ఇస్తుంది. అలసట లేకుండా రోజంతా మనం ఉత్సాహంగా ఉండే విధంగా ఇది చేస్తుంది. బీట్ రూట్ జ్యూస్ తాగితే మన జ్ఞాపకశక్తి పెరుగుతుందని చెబుతున్నారు. మెదడుకు రక్త సరఫరా బాగా జరిగి మెదడు షార్ప్ గా పని చేస్తుందని కూడా చెబుతున్నారు. మన చర్మం నిగారింపును సొంతం చేసుకోవడానికి కూడా బీట్ రూట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతిరోజు మన ఆహారంలో బీట్ రూట్ ను భాగంగా చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# నేను ఆ బ్యాచ్ కాదు.. నెటిజన్‌కు నిధి అగర్వాల్ సమాధానం

'సవ్యసాచి', 'మిస్టర్ మజ్ను' తదితర చిత్రాలతో అలరించిన హీరోయిన్ నిధి అగర్వాల్. ఈ భామ అగ్ర నటుడు పవన్ కల్యాణ్ సరసన నటించే అవకాశం దక్కించుకున్న సంగతి తెలిసిందే. అదే 'హరిహర వీరమల్లు'. ఈ సినిమాతోపాటు ప్రభాస్ సరసన 'ది రాజాసాబ్'లోనూ నటిస్తున్నారు. తాజాగా 'ఎక్స్' వేదికగా అభిమానులతో ముచ్చటించారు. ఈ క్రమంలో.. 'మీకు తెలుగు వచ్చా మేడమ్?' అని ఓ నెటిజన్ అడగ్గా ఆమె స్పందించారు. 'వస్తుందండీ.. ఎందుకు సందేహం? 'అందరికీ నమస్కారం' అని చెప్పే బ్యాచ్ కాదు నేను' అని సమాధానమిచ్చారు.

# వాడివాసల్.. వేసవిలో సెట్స్‌పైకి!




కథానాయకుడు సూర్య ప్రస్తుతం ఆర్జే బాలాజీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ఇప్పటికే లాంఛనంగా మొదలైన ఈ చిత్రం ఈ నెలలోనే రెగ్యులర్ చిత్రీకరణను ప్రారంభించుకోనుంది. మరోవైపు దీని తర్వాత సూర్య చేయనున్న సినిమాపైనా స్పష్టత వచ్చింది. ఆయన గతంలో వెట్రిమారన్ దర్శకత్వంలో 'వాడివాసల్' అనే చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. కొన్ని కారణాల వల్ల ఆలస్యమైన ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. తమిళ సంప్రదాయ క్రీడ జల్లికట్టు నేపథ్యంలో సాగే ఆసక్తికర కథాంశంతో ఇది రూపొందనుంది. చిత్రీకరణకు దాదాపు 15నెలల సమయం పట్టే అవకాశముందని తెలిసింది. ఈ చిత్రం కోసం సూర్య జల్లికట్టు క్రీడలో కఠినమైన శిక్షణ పొందనున్నారు. ప్రస్తుతం వెట్రిమారన్ 'విడుదల పార్ట్ 2'తో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఇది ఈ నెల 20న థియేటర్లలోకి రానుంది.

# గోరింటాకు ఎట్టుకున్న సందమామవే!



'ఊరంతా సూడు ముసుగేతన్నీ నిద్దరపోయిందే... ఆరాటాలన్నీ తీరక పోతే ఏం బాగుంటుందే...' అంటూ భర్త వెంట పడుతుంటే.... 'గీ పెట్టి గింజుకున్నా నీకు దొరకనే...' అంటూ భార్య ఊరిస్తూనే తన చుట్టూ తిప్పించుకుంది. ఆ ఇద్దరి అల్లరి, చిలిపి సరదాలు ఏ తీరానికి చేరాయో తెలియాలంటే 'సంక్రాంతికి వస్తున్నాం' చూడాల్సిందే. వెంకటేశ్ కథానాయకుడిగా... అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ నిర్మిస్తున్నారు. దిల్‌రాజు సమర్పకులు. సంక్రాంతి సందర్భంగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ సినిమాలోని 'గోదారి గట్టుమీద రామసిలకవే... గోరింటాకు ఎట్టుకున్న సందమామవే...' అంటూ సాగే పాటని మంగళవారం విడుదల చేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ పాటకి భాస్కరభట్ల సాహిత్యం సమకూర్చగా, రమణ గోగుల, మధుప్రియ ఆలపించారు. వెంకటేశ్, ఐశ్వర్య రాజేశ్‌లపై తెరకెక్కించిన ఈ పాటలో ఆ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. "భార్యాభర్తల మధ్య సాగే ఓ అందమైన మెలోడీ గీతమిది. జానపదం తరహాలో సాగే ఈ పాటకి రమణ గోగుల, మధుప్రియ గానం మరింత ఆకర్షణగా నిలిచింది.
ఈ పాట చిత్రీకరణ కూడా ఆకట్టుకుంటుంద"ని సినీ వర్గాలు తెలిపాయి. చిత్రీకరణ చివరి దశకు చేరుకున్న ఈ సినిమా ముక్కోణపు ప్రేమకథతో తెరకెక్కుతోంది. ఉపేంద్ర లిమాయే, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేశ్, వీటీవీ గణేశ్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: సమీర్ రెడ్డి.

# 'పుష్ప 2'.. విడుదలకు ముందు మరో ట్విస్ట్..



అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న 'పుష్ప2: ది రూల్' మూవీని ప్రపంచవ్యాప్తంగా 12వేలకు పైగా స్క్రీన్‌లలో వివిధ ఫార్మాట్‌లలో విడుదల చేయాలని చిత్ర బృందం నిర్ణయించింది. అయితే, ప్రస్తుతానికి 3D వెర్షన్‌ను విడుదల చేయటం లేదట. మూవీని 3డీ వెర్షన్‌కు అనుగుణంగా షూట్ చేసినప్పటికీ అందుకు సంబంధించిన పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో ప్రస్తుతానికి అన్ని థియేటర్స్‌లోనూ 2డీ వెర్షన్‌ను మాత్రమే అందుబాటులోకి తెస్తున్నారని, సినీ విశ్లేషకుడు తరుణ్ ఆదర్శ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఇప్పటికే 3డీ వెర్షన్‌లో చూద్దామని టికెట్స్ బుక్ చేసుకుంటే, ఆ షో క్యాన్సిల్ అయ్యే అవకాశం ఉంది. లేదా అదే స్క్రీన్‌లో 2డీ వెర్షన్‌లో సినిమాను ప్రదర్శించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 3డీ వెర్షన్ రావడానికి ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉన్నట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి.సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను మొత్తం ఏడు ఫార్మాట్‌లలో (ఐమ్యాక్స్, డాల్బీ, డిబాక్స్, 4డీఎక్స్, ఐస్, 2డీ, 3డీ) విడుదల చేస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. అలాగే తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ భాషల్లోనూ అందుబాటులోకి తెస్తున్నారు. ఇప్పటికే 2డీ వెర్షన్‌కు సంబంధించిన ప్రింట్ దాదాపు సిద్ధమైంది. థియేటర్ వెర్షన్‌కు ఒకటికి రెండుసార్లు వేసి చూసుకుంటున్నారు. ఏవైనా చిన్న చిన్న మార్పు, చేర్పులు ఉంటే ఈరోజు రాత్రిలోపు పూర్తి చేసేయాలని సుకుమార్ టీమ్ గట్టిగానే కష్టపడుతోంది.మరోవైపు బుక్ మై షోలో టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో మరో రికార్డు పుష్పరాజ్ సొంతమైంది. బాక్సాఫీస్ వద్ద అత్యంత వేగంగా మిలియన్ టికెట్స్ అమ్ముడైన చిత్రంగా 'పుష్ప2' లిచింది. ముఖ్యంగా ఉత్తరాదిలోనూ 'పుష్ప'మేనియా కనిపిస్తోంది.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 882/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2523, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. Editor: Adula Thirupathi. Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657